యాద్గార్‌పల్లి ఔటర్ రింగ్‌రోడ్డుపై ప్రమాదం
-ఇద్దరు కూలీలు మృతి

కీసర,జులై6,ప్రభాతవార్తః

యాద్గార్‌పల్లి ఔటర్ రింగ్‌రోడ్డుపై కూలీలను డిసిఎం ఢీ కొట్టడంతో ఇద్దరు కూలీలు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది.కీసర సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా మోత్కూర్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన లింగమ్మ (42),రాములబండ గ్రామానికి చెందిన తిరుపతమ్మ (45)లను యాద్గార్‌పల్లి ఔటర్ రింగ్‌రోడ్డుపై ఉన్న చెట్ల మధ్యలో పని చేస్తుండగా శామీర్‌పేట నుండి కీసరకు వస్తున్న డిసిఎం వారి పైకి దూసుకెళ్లి ఢీ కొట్టాడు.దీంతో కూలీలు అక్కడి కక్కడే మృతి చెందారు.కీసర పోలీసులు కేసును నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు
-జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి
జూలై 6, ప్రభాతవార్త

సమావేశమందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అమోయ్‌కుమార్,పాల్గొన్న తదితరులు

అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా సంబంధిత అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్ కుమార్ సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశా న్ని కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగ అట్రాసిటీ కేసులలో బాధితులకు న్యాయం చేయటానికి వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. జిల్లాలోని ఆయా అసెంబ్లీ నియోజక వర్గాల్లో కేసులకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గాల వారిగ కలెక్టర్‌కు అధికారులు కేసుల గురించి వివరించారు. జిల్లా కలెక్టర్ అమో య్‌కుమార్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులతో పాటు ఇతర కేసుల్లో సైతం బాధితులకు త్వరగా న్యాయం జరిగేలా పోలీసులతో పాటు సంబంధిత శాఖల అధికారులు కూడ కృషి చేయాలన్నారు. ఈ కేసులకు సంబంధించి ఎప్పటికపుడు చార్జీషీట్ దాఖలు చేయటంతో పాటు నిర్ణిత సమయంలోగా కేసులను పూర్తి చేసి బాధితులకు న్యాయం చేయాల్సిందిగ కలెక్టర్ సూచించారు. అట్రా సిటీతో పాటు ఆయా కేసుల్లో ఇప్పటి వరకు జిల్లా స్థాయిలో పురోగతి తదితర వివరాలను అధికా రులను అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా పకడ్బంధీగ దర్యాప్తు చేయాలని, సంబంధించిన పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జీషీట్ దాఖలు చేయాల్సిందిగా కలెక్టర్ ఆదే శించారు. ఈ విషయంలో అధికారులు సమన్వయంతో కేసులను ముందుకు తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూడాల్సిందిగ ఆకాంక్షించారు. ప్రత్యేకంగ జిల్లాలోని ఆయా గ్రామాల్లో కుల బహి ష్కరణలు, సామాజిక బహిష్కరణలు విధించటంతో పాటు చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్న వారిపై కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ విషయంలో బాధితులకు ప్ర భుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించేలా చూడాల్సిందిగా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగ పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు. అట్రాసి టీ కేసుల్లో నిందితులు తప్పించుకోకుండ వారికి తగిన శిక్షపడేలా పూర్తి ఆధారాలు సేకరించి న్యాయ స్థానంలో సమర్పించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశాన్ని క్రమం తప్పకుండ నిర్వహించాలని దీని వల్ల సమస్యలు జిల్లా అధికార యంత్రాంగం దృష్టికి తీసుకరావటంతో పాటు పరిష్కరించటానికి చర్యలు చేపట్టటానికి ఆస్కారం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో చర్చించిన అంశాలను, తీసుకున్న నిర్ణయాలను తప్పకుండ అమలు జరిగేలా చూడాలని కమిటీలోని సమస్యలు సైతం క్రియాశీలక పాత్ర పోషించాలని క్షేత్రస్థాయిలో అట్రాసిటీ అంశాలతో ముడిపడి ఉన్న సంఘట నలను వివరాలను ఎప్పటికపుడు తమ దృష్టికి తీసుకరావాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ సూచించారు. దీనిలో కమిటీ సభ్యులు వెంకటేశ్వర్లను, ధన్‌రా జ్‌నాయక్‌ను కలెక్టర్ సన్మానించి సత్కరించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిసిపి జానకి, డిఆర్ఓ చంద్రావతి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారులు వినోద్, బాలాజీ, ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజు వస్తాదు, ఎ.ధన్‌రాజ్‌నాయక్, సఫాయి కర్మచారి సభ్యులు వెంకటేశ్వర్లు, సఫాయి కర్మచారి సభ్యులు, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో మెరుగుపడిన కులవృత్తిదారుల జీవనం
-కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి
-గౌడవెల్లిలో గొర్రెల పంపిణీ కార్యక్రమం

మేడ్చల్, జులై 6. ప్రభాతవార్త ః

ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన కృషితో నేడు తెలంగాణలో కులవృత్తిదారులు సంతోషంగా జీవిస్తున్నారని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన గొర్రెల పంపిణీలో మంత్రి పాల్గొని 18 యూనిట్ల గొర్రెలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి ముందుగా గొంగడి కప్పుకుని గొర్ల కాపరుల వేశధారణతో పంపిణీ చేయడానికి తీసుకొచ్చిన గొర్రెల మంద వద్దకు వెళ్లి వాటిని కాసేపు సంబాలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ కులవృత్తుల అభ్యున్నతికి పాటుపడుతున్నారని, దీంతో వృత్తిదారులకు జీవనోపాది వృద్ధి చెంది కుటుంబాన్ని పోషనతో జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. నాడు పట్టించుకునే వారు లేక ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారని, కాని రాష్ట్రంలో 9 సంవత్సరాల నుండి అమలవుతున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారని పేర్కొన్నారు. గ్రామాల్లో చెరువులకు చేపట్టిన మరమ్మత్తులతో నీటితో జలకలలాడుతున్నాయని, చేపపిల్లలను ఉచితంగా ప్రభుత్వమే పంపిణీ చేయడంతో మత్స్యకారులకు జీవనోపాది దొరికిందని

గౌడవెల్లి గ్రామంలో గొర్రెలను పంపిణీ చేస్తున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

అన్నారు. నాడు ఇతర రాష్ట్రాల నుండి సముద్రపు చేపలు తిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఊరూర పుష్కలంగా చేపల సంపద పెరిగి ఎగుమతి చేస్తే స్థాయికి చేరుకున్నామన్నారు. అదే విదంగా నగరానికి ప్రతిరోజు ఆరేడు వందల లారీల్లో గొర్రెలను దిగుమతి చేసుకునే వారమని, యాదవులకు గొర్రెలను పంపిణీ చేయడంతో మాంసాన్ని మనమే ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నామన్నారు. రైతులకు రైతుబందు, దళితులకు దళితబందు అందించి ఎక్కడా లేని విదంగా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు చేయూనందిస్తున్నదని, అర్హులైన వారందరికి గొర్రెలను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపిపి రజితా రాజమల్లారెడ్డి, జడ్పిటిసి శైలజా విజయనందరెడ్డి, బిఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, మాజి ఎంపిపి పద్మాజగన్‌రెడ్డి, జిల్లా రైతుబందు అధ్యక్షుడు నందారెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, వైఎస్ ఎంపిపి వెంకటేష్, ఉప సర్పంచ్ పెంటమ్మ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రాజమల్లారెడ్డి, జగన్‌రెడ్డి, రవీందర్‌గౌడ్, భాగ్యరెడ్డి, శ్రీనివాస్ రాజు, కొమురయ్య, మల్లేష్, శ్రీకాంత్‌రెడ్డి, జీవన్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ బోనాలు

షాబాద్‌లో బోనాలతో ఆలయానికి బయలుదేరిన మహిళలు

షాబాద్, జూలై 6, ప్రభాతవార్త :

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ఎంతో ప్రత్యేకమని ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిగిరి రవీందర్ తెలిపారు. షాబాద్ మండల కేంద్రంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. గురువారం ప్రముఖ పారిశ్రామికవేత్త సిరిగి రవీందర్ ఇంటి నుండి బోనాల ఊరేగింపు ప్రారంభమైంది. శివసత్తుల పునాకాలు, పోతురాజుల విన్యాసలతో యువకులు కేరింతలతో ఘనంగా బోనాలు, తొట్టెల ఊరేగింపు జరిగింది. పోచమ్మ తల్లిని ఊరువాడ జల్లగా చూడు తల్లి, వర్షాలు కురుపించి ప్రజలను సుఖసంతోషాలతో ఉండేవిధంగా చూడు తల్లి అంటూ కోరుతు తమ బోనాల నైవేద్యాన్ని పోచమ్మ తల్లికి సమర్పించారు. బోనాల పండుగ ఉత్సవాల్లో భాగంగా గ్రామ దేవత బొడ్రాయికి బోనాలు నైవేద్యం సమర్పించారు.ఈకార్యక్రమం నిర్వహించడానికి షాబాద్ మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్ ప్రత్యేక శ్రద్ద తీసుకున్నారు. అనంతరం పారిశ్రామికవేత్త రవీందర్ మాట్లాడుతూ..... షాబాద్ మండలం రాష్ట్ర రాజధానికి సమీపంలో ఉందన్నారు. త్వరితగతిన అభివృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాంతాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. నిరుద్యోగ యువతకు, రైతులకు తనవంతు సహకారం ఎల్లప్పుడు అందిస్తామన్నారు. ఈప్రాంతా ప్రజలు సహకరిస్తే మరింత అభివృద్ధి చేస్తామని మహిళా పారిశ్రామికవేత్త సరితరవీందర్ అన్నారు. ఈకార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ తమ్మలి సుబ్రమణ్యేశ్వరి, రవీందర్, షాబాద్, ముద్దెంగూడ ఎంపీటీసీలు గుండాల ఆశోక్, కుమ్మరి చెన్నయ్య, ఎల్గొండగూడ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, షాబాద్ మాజీ సర్పంచ్ వెంకట్‌యాదవ్,తెలంగాణ ప్రజాచైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రాపోలు నర్సింలు, సికిద్రాబాద్ మోండ మార్కెట్ కార్పోరేటర్ దీపిక, పారిశ్రామిక వేత్తలు హరిత,ప్రత్యూష, నవీన్‌గౌడ్, సృజన్,నవీన్, నాయకులు జడల రాజేందర్‌గౌడ్, రామకృష్ణ, సూరి, నవీన్, జంగయ్య, ఆంజనేయులుగౌడ్, వెంకటేరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, నర్సింలుగౌడ్, మల్లయ్య, వెంకటేష్, కమ్మరి శ్రీను,రాంచెంద్రయ్య, నర్సింలు, మల్లేష్, గ్రామస్థులు ఉన్నారు.

పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

మహేశ్వరం జులై 6 (ప్రభాతవార్త) :

మహేశ్వరం మండలంలోని పలు గ్రామాల అభివృద్ధి కోసం 18 కోట్ల రూపాయాల వ్యయంతో స్థానిక శాసన సభ్యురాలు విద్యాశాఖ మంత్రి పి సబితాఇంద్రారెడ్డి శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని ఘట్టుపల్లి, అమీర్‌పేట గ్రామాల రోడ్ల అభివృద్ధి కోసం ఈ నిధులతో రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ పనులను సత్వరం పూర్తి చేయడానికి తక్షణ చర్యలు చేపడుతామని మంత్రి సబితాఇంద్రారెడ్డి పేర్కొన్నారు. గురువారం మహేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో ఆమే రోడ్ల నిర్మాణాలకోసం శంఖుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేపట్టారు.రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ఒక విజన్‌తో చేపడుతున్నారని మంత్రి గుర్తు చేశారు.తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల ప్రగతి కోసం ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని ఆమే పేర్కొన్నారు.పల్లె ప్రగతిలో భాగంగా క్రీడా మైదానాలు, నర్సరీలు, వైకుంటదామాలు వంటి పనులతో గ్రామాలు ప్రగతిలో ముందుకు సాగుతున్నాయని మంత్రి సబితారెడ్డి అన్నారు.ఇటీవల రాష్ట్ర ముఖ్యంత్రి పర్యటన సందర్భంగా మహేశ్వరం,కందుకూర్ మండలాల పరిధిలోని ప్రతి గ్రామ పంచాయతీకి 10 లక్షల చోప్పున ముఖ్యమంత్రి నిధులు మంజూరు చేశారని మంత్రి తెలిపారు.మిషన్ భగిరథ ఇంటింటికి నల్లాలు ఇచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కే దక్కిందని ఆమె అన్నారు.వితంతువులకు, వృద్దులకు వికలాంగులకు ఫించన్లు అందజేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.త్వరలో డబల్ బెడ్‌రూంలను పేదలకు అందజేస్తామని వివరించారు. కళ్యాణ లక్ష్మి, షాధిమూబారక్, రైతు భీమా నేతన్నలకు పించన్ వంటి అనేక పథకాలు ప్రజలకు పంపిణిచేస్తున్నామని,ఇళ్ల స్థలాలు ఉన్న ప్రజలకు ఇళ్లు నిర్మించుకోవడానికి 3 లక్షల రూపాయలు అందజేస్తామన్నారు.గౌడ కులస్థులకు, ఎస్సి ఎస్టీ కులాల వారికి ఆయా పథకాల కింద నిధులు మంజూరు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.మన్‌సాన్‌పల్లి మీదుగా ఘట్టుపల్లి కోళ్లపడకల్ గ్రామం వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపట్టడానికి 15 కోట్ల 20 లక్షలతో మంత్రి చేతుల మీదుగా శంఖుస్థాపన చేశారు.ఘట్టుపల్లి తండా నుంచి దావుత్‌గూడ తండ వరకు కోటి 80 లక్షలతో బిటి రోడ్డుకు శ్రీకారం చుట్టారు.ఘట్టుపల్లి గ్రామంలో 10 లక్షలతో చేపట్టిన యుజీడీ పనులను మంత్రి ప్రారంభించారు.మరో 8 లక్షలతో సిసి రోడ్లకు శంఖుస్థాపనలు చేశారు.అమీర్‌పేట గ్రామంలో కోటి 9 లక్షల రూపాయాలతో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి ప్రారంభించారు.ఘట్టుపల్లి గ్రామంలో స్థానిక పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనితహరినాద్‌రెడ్డి, ఎంపిపి రఘుమారెడ్డి,వైస్ ఎంపిపిసునీతాఅంద్యనాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగోత్‌రాజునాయక్, మహేశ్వరం నియోజకర్గం బిఆర్ఎస్ బిసి సెల్ కన్వీనర్ వి మల్లేశ్‌యాదవ్, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు హెచ్ చంద్రయ్య, కూన యాదయ్య, బి నర్సింహ్మా యాదవ్, కంది రమేశ్,ప్రభాకర్‌రెడ్డి, ఎంఎ శమీర్, పాండు యాదవ్ ,రాఖే ష్‌రెడ్డి,రాఘవెందర్‌రెడ్డి,రాంరెడ్డి, డి శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు.

-పనులు త్వరగా పూర్తి చేయడానికి చర్యలు చేపడతాం
-మంత్రి సబితాఇంద్రారెడ్డి

కిడ్నాప్‌కు గురైన చిన్నారి క్షేమం..నిందితుడు అరెస్ట్

-సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో పట్టుకున్న జీఆర్‌పీ
-చిన్నారి కృష్ణవేణిని తల్లిదండ్రులకు అప్పగించిన సీపీ
-కిడ్నాప్ కథ సుఖాంతం..స్థానికుల హర్షం
-మహిళలు, ఆడపిల్లల భద్రతకు పెద్దపీట: సీపీ చౌహాన్

ఘట్‌కేసర్, జూలై 6, ప్రభాతవార్త:

బుధవారం రాత్రి ఘట్‌కేసర్‌లో కిడ్నాప్‌కు గురైన నాలుగేళ్ల చిన్నారి కృష్ణవేణి కథ సుఖాంతం అయ్యింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కిడ్నాపర్ సురేశ్‌ను జీఆర్‌పీ పోలీసులు పట్టుకొని చిన్నారిని కాపాడారు. కిడ్నాప్ ఘటన జరిగిన కొన్ని గంటలలోపే రాచకొండ పోలీసులు గాలింపు చేపట్టి చిన్నారిని క్షేమంగా కాపాడి తల్లిదండ్రుల చెంతకు చేర్చారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఇడబ్ల్యుఎస్‌కాలనీకి చెందిన భరత్, రాజేశ్వరీల పాప కృష్ణవేణి (4) బుధవారం రాత్రి 8 గంటల సమయంలో చాక్లెట్ కోసం స్థానిక కిరాణ దుకాణంకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆందోళనకు గురైన పాప తల్లిదండ్రులు స్థానికులతో కలిసి అంతటా వెతికినా ఆచూకి లభించకపోవడంతో ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి మిస్సింగ్ కేసు నమోదు చేసుకొని అధికారులు, సిబ్బందిని అప్రమత్తం చేయగా ప్రత్యేక బృందాలనే ఏర్పాటు చేసి గాలింపు చేపట్టారు. మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ ఘటనా స్థలానికి చేరుకొని చిన్నారి తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు తెలుసుకొని పాపను రక్షించాలని అధికారులను ఆదేశించారు. ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ కెమెరాలను పరిశీలించగా సురేశ్ అనే వ్యక్తి చిన్నారిని అపహరించుకొని పోయినట్లు గుర్తించారు. దీంతో పాప, సురేశ్‌ల పోటోలను సోషల్‌మీడియాలో వైరల్ చేసి అన్ని పోలీస్‌స్టేషన్లు, రైల్వేస్టేషన్లు, బస్‌స్టేషన్లకు సమాచారం ఇచ్చి బృందాలుగా వెళ్లి స్థానిక యువకులతో కలిసి పోలీసులు తనిఖీలు నిర్వహించారు. సురేశ్ సెల్‌పోన్ నెట్‌వర్క్ లోకేషన్ ఆధారంగా పోలీసులు పలు చోట్ల గాలింపు ముమ్మరం చేశారు. కాగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో కిడ్నాపర్ సురేశ్ చిన్నారితో కలిసి రైలు ఎక్కడానికి ప్రయత్నించగా జీఆర్‌పీ పోలీసులు ప్రవీణ్, నాగరాజు, వంశీలు గమనించి అదుపులోకి తీసుకొని విచారించి ఘట్‌కేసర్ పోలీసులకు సమాచారం అందించారు. గురువారం ఉదయం ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి, ఎస్ఐ అశోక్‌లో వెళ్లి కిడ్నాపర్ సురేశ్‌ను అదుపులోకి తీసుకొని చిన్నారి కృష్ణవేణిని ఘట్‌కేసర్‌కు తరలించారు. రాచకొండ సీపీ డిఎస్. చౌహాన్, మల్కాజ్‌గిరి డీసీపీ జానకీ, ఏసీపీ నరేశ్‌రెడ్డిలతో పాటు వచ్చి చిన్నారిని ఎత్తుకొని ఘట్‌కేసర్ ఇడబ్ల్యుఎస్‌కాలనీలోని ఇంటికి

ఘట్‌కేసర్‌లో కిడ్నాప్‌కు గురైన చిన్నారిని రక్షించి తల్లిదండ్రులకు అప్పగిస్తున్న రాచకొండ సీపీ చౌహాన్

తీసుకువచ్చి తల్లిదండ్రులకు అప్పగించారు. పాప కుటుంబసభ్యులు, స్థానికులు భావోద్వేగంతో హర్షం వ్యక్తం చేస్తూ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈవిషయం తెలియడంతో జనాలు పెద్ద సంఖ్యలో చిన్నారి ఇంటికి చేరుకున్నారు. ఈసందర్భంగా సీపీ చౌహాన్ మాట్లాడుతూ కమీషనరేట్ పరిధిలో ఏలాంటి నేరం జరిగినా 24 గంటల లోపు చేదించి నిందితులను పట్టుకొని నేరాలను అరికట్టాలనే సంకల్పంతో పని చేస్తున్నామని తెలిపారు. ఆడపిల్లలు, మహిళల భద్రతకు పెద్దపీట వేస్తున్నామని ఇలాంటి కేసులను సీరియస్‌గా తీసుకొని తగిన చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. కిడ్నాపర్ సురేశ్ చిన్నారి కృష్ణవేణిని అపహరించి ఘట్‌కేసర్ రైల్వేస్టేషన్‌లో రైలు ఎక్కి ఖాజీపేటకు వెళ్లాడని తిరిగి అక్కడి నుంచి మరొక రైలు ఎక్కి సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు చేరుకున్నాడని అక్కడ అనుమానాస్పదస్థితిలో సంచరిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారని తెలిపారు. అనంతరం చిన్నారిని తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించడంతో వారు సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. పోలీసులతో పాటు స్థానిక యువకులు రాత్రంతా పాప కోసం గాలింపు జరిపి పోలీసులకు సహకరించారని వారిని సీపీ అభినందించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని యాదవ్, వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డిలు సీపీని కలిసి కిడ్నాప్‌కు గురైన చిన్నారిని రక్షించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఘట్‌కేసర్ సీఐ మహేందర్‌రెడ్డితో పాటు ఎస్ఐలు, సిబ్బందిని సీపీ చౌహాన్ అభినందించారు. నిందితుడు సురేశ్ పోలీసుల అదుపులోనే ఉన్నాడని అతని నుంచి ఇంకా సమాచారం సేకరిస్తున్నామని అతనిపై కిడ్నాప్ కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నామని సీపీ పేర్కొన్నారు.

రాజేంద్రనగర్‌లో ఈవీఎంలు వివిప్యాట్ల మాక్ పోలింగ్
-జిల్లా కలెక్టర్ హరీష్
-పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీల నాయకులు ,ప్రజాప్రతినిధులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ జులై 6(ప్రభాతవార్త)

రానున్న శాసన సభ ఎన్నికల సంధర్భంగా రంగారెడ్డి జిల్లాలో ఈవీఎం వివిప్యాట్ల భద్రత విషయంలో జిల్లా యంత్రాంగము కట్టు దిట్టమైన భద్రత ఏర్పాట్లను చేస్తుంది.జిల్లా కలెక్టర్ హరీష్‌తోపాటు ఆయా శాఖల అధికారులను ఈ మధ్య పలు సార్లు ఈవీఎంలను తనిఖీలు చేయడం వాటిని భద్ర పరుస్తున్న విషయంలో కూడా ఆయా రాజకీయ పార్టీలను పిలిచి వారి సమక్షంలో పర్యవేక్షించడం వంటి కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. ఎక్కడా ఏలాంటి పొరపాట్లు జరగకుండా ముందుగానే ఎన్నికల కమీషన్ అదేశాలమెరకు ఈ చర్యలు తీసుకు ంటున్నారు. గత వారం పది రోజులుగా జిల్లా కలెక్టర్ హరీష్ రాజేంద్రనగర్ పరిదిలో భద్రపరిచిన ఈవీఎంలు, వివి పాట్లను ఆయన సందర్శిస్తున్నారు. అందులో భాగంగానే కట్టుదిట్టమైన చర్య లు చేపడుతున్నామని కలెక్టర్ హరీష్ తెలిపారు.గురువారం ఈవీఎం గోడవన్స్‌ను ఆయన తనిఖీ చేశారు.కలెక్టర్ వెంట వివిద రాజకీయ పార్టీల నాయకులు కూడా పాల్గోన్నారు.ఎన్నికలు సమీపిస్తున్న సందర్భంగా గత నెల 25 నుంచి జూలై 6 వ తేది వరకు వరసగా 25 రోజులు ఈవీఎంలను అన్ని రాజకీయ పార్టీల నాయకులు సందర్శించారు. ఈవీఎంలు వివిప్యాట్లను జూన్ 12 వతేది నుంచి జులై 6 వరకు ఎఫ్ఎల్‌సి నిర్వహించడం జరిగిందన్నారు మాక్ పోలింగ్ నిర్వహించి ఎన్నికలు ఎప్పడు వచ్చిన ఈవీఎంలు సిద్దంగా ఉంచామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ శాఖల అధికారులు పాల్గోన్నారు.

రెండు రోజుల్లో శుభకార్యం....అంతలోనే విషాదం

యాచారం, జూలై 6 ప్రభాతవార్త

రెండు రోజుల్లో శుభకార్యం జరగాల్సిన ఇంట్లో విషాదం చోటుచేసుకుంది. రెండు రోజుల్లో జరిగే శుభకార్యానికి ఫంక్షన్ హాల్ బుక్ చేసేందుకు వెళ్లిన తల్లీకొడుకులు కానరాని లోకాలకు వెళ్లారు. మండలంలోని చౌదర్‌పల్లి గేటు సమీపంలో నాగార్జునసాగర్ రహదారిపై జరిగిన బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో తల్లి అక్కడికక్కడే మృతి చెందగా కొడుకు చికిత్స పొందుతూ మృతి చెందాడు. దీంతో ఒక్కసారిగా ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది. ఎస్ఐ ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మొండిగౌరెల్లి గ్రామానికి చెందిన కర్నాటి నారమ్మ(56) తన కొడుకు యాదయ్య(35)తో కలిసి మన మనుమరాలికి సంబంధించిన ఫంక్షన్‌కు మండలంలోని చౌదర్‌పల్లి గేటు వద్ద ఉన్న ఫంక్షన్ హాల్‌ను బుక్ చేసేందుకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఫంక్షన్ హాల్ సమీపంలోకి రాగానే యాచారం నుండి అతివేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం బైకును బలంగా ఢీకొట్టింది. ప్రమాదంలో నారమ్మ అక్కడికక్కడే మృతి చెందగా యాదయ్య తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే ఆయనను నగరంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఒకే ఇంట్లో తల్లీ కొడుకు మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రసాద్ తెలిపారు.

విధుల నుంచి అసిస్టెంట్ ఇంజనీర్ తొలిగింపు
-జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :

మన ఊరు మన బడి పాఠశాలల నిర్మాణపు పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన టిఎస్ ఈడబ్ల్యూఐడిసి తాండూర్ అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనివాస్‌ను విధుల నుండి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి అన్నారు.గురువారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా మన ఊరు మనబడి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....మన ఊరు -మనబడి పనులలో జిల్లా వెనుకబడి ఉందని,నిధుల కొరత లేనప్పటికిని పనుల సక్రమంగా జరపడం లేదన్నారు.అధికారులు మనసుపెట్టి పని చేయాలని ఏమైనా సమస్యలు ఉంటే వాటిని అధిగమించి పనులను వేగవంతం చేయాలని సూచించారు.మన ఊరు -మనబడి పనులలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన తాండూరు టిఎస్ఈడబ్ల్యూఐడిసి ఏఈ శ్రీనివాస్‌ను విధుల నుండి శాశ్వతంగా తొలగిస్తున్నట్లు కలెక్టర్ కలెక్టర్ ఆదేశించారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు-మనబడి పనులలో ఇంజనీరింగ్ అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తే తీవ్ర చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.కొన్ని మండలాలలో ఇంకా పనులను ప్రారంభం కాలేదని,అన్ని పనులను వెంటనే ప్రారంభించి జూలై 31

ఘనంగా బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి

బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్ తుంగ ధర్మేందర్

కీసర,జులై6,ప్రభాతవార్తః

భారత మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి వేడుకలు గురువారం మండలంలోని చీర్యాల చౌరస్తా వద్ద ఘనం గా జరిగాయి.జగ్జీవన్‌రాం విగ్రహానికి ఎంపిపి మల్లారపు ఇందిర లక్ష్మీనారాయణ,సర్పంచ్ తుంగ ధర్మేందర్‌లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ జవహర్‌నగర్ నెహ్రూ యొక్క తాత్కాలిక ప్రభుత్వ మొదటి క్యాబినెట్ సభ్యుడైన జగ్జీవన్‌రాం బీహర్‌లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన స్వాతంత్ర్య సమరయోధుడు,సంఘ సంస్కర్త నలబై ఏళ్ల పాటు భారత పార్లమెంట్‌లో వివిద మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించార న్నారు.భారత రాజ్యంగంలో ప్రతిష్టాత్మకంగా సామాజిక న్యాయం సూత్రాల యొక్క ప్రాముఖ్యతపై చాలా బలమైన ప్రాధాన్యత ఇచ్చిన కొద్ది మందిలో ఈయన కూడా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మొరుగు రవీందర్,ప్రధాన కార్యదర్శి దాయర శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గంగి ఆంజనేయులు,వార్డు సభ్యులు రాంరెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించాలి

-పిఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త

శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన పీఏసీఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త

ఆమనగల్లు, జూలై06, ప్రభాతవార్త:

మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించేందుకు స్వయం ఉపాధి రంగాలను ఎంచుకోవాలని డీసీసీబీ డైరెక్టర్, ఉమ్మడి ఆమనగల్లు పీఏసిఎస్ చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్త అన్నారు. మహిళా సాధికా రతతోనే సమాజం వేగవంతంగా అభివృద్ధి సాధిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఆమనగల్లు పట్టణంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ స్టార్ట్ అప్ విలేజ్ ఎంటర్ ప్రీ న్యూబిక్ ప్రోగ్రాం(ఎస్‌విఈపి) సౌజన్యంతో మిఠాయి తయారి రంగాల పట్ల ప్రత్యేక శిక్షణ కేం ద్రం ఏర్పాటు చేశారు. ఈమేరకు గురువారం వెంకటేశ్‌గుప్త శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం తయారీ కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడి వారు తయారు చేసిన మిఠా యిలను రుచి చూసి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ఎస్‌ఈపి బిఆర్‌సి శ్రీలజ, ఏపిఎం వెంక ట్‌రెడ్డి, అధ్యక్షురాలు శోభ, కడ్తాల మండల రైతుబంధు అధ్యక్ష రాలు జోగు వీరయ్య, ముద్విన్ ఉపసర్పంచ్ వినోద్, డోల్యానా యక్, అల్లాజీ, పద్మాకర్, గోపాల్, అరుణజ్యోతి, శశిరేఖ, నాగమణి, లావణ్య, హిమబిందు, వినోద, నర్మదా, భాగ్యలక్ష్మి, మరియమ్మ తదితరులు ఉన్నారు.

కళ్యాణ మండపం నిర్మాణానికి రూ.20లక్షల విరాళం

-కవాడి తిరుపతి రెడ్డి, కనకమామిడి శివశంకర్‌రెడ్డి

చేవెళ్ల, జూలై 6, ప్రభాతవార్త

చేవెళ్ళ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయం ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవాస్థానం కళ్యాణ మండపం నిర్మాణానికి విరాళం అందజేసేందుకు చేవెళ్లకు చెందిన యువకు లు ముదుకు వచ్చారు. ఎన్నో ఎళ్లగా శ్రీ వెంకటేశ్వర్ స్వామి దేవాలయం ప్రాంగణంలో తిరుమల తిరుపతి దేవాస్థానం కళ్యాణ మండపం మంజూరు చేశారు. 20 లక్షల రూపాలయలు కంట్రీ బ్యూషన్ లేక కళ్యాణ మండలం నిర్మాణానికి నోచుకులేదు. విష యం తెలుసుకున్న చేవెళ్ల కు చెందిన కవాడి తిరుపతి రెడ్డి-కనక మామిడి శివశంకర్‌రెడ్డిలు 20 లక్షల రూపాయలు విరాళంగా అందజేసేందుకు ముందకు వచ్చారు. చేవెళ్ల మండల కేంద్రంలోని దేవాలయం అభివృద్దికి ముందుకు రావాలని బిఆర్ఎస్ సినియర్ నాయకుడు మర్పల్లి క్రిష్ణారెడ్డి, చేవెళ్ల ఏమ్మేల్యే కాలే యాద య్యలు పిలుపునివ్వడంతో దాతలు ముందుకు ముందుకు వచ్చా రు. కళ్యాణ మండపం నిర్మాణానికి తమ కంట్రిబ్యూషన్ శుక్రవా రం 20 లక్షల రూపాయలను డిడిల రూపంలో టిటిడికి అందజే యనున్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో టిటిడి కళ్యాణ మండ పం నిర్మించేందుకు విరాళంగా 20లక్షల రూపాయలను అంద జేసేందుకు ముందుకు వచ్చిన కవాడి తిరుపతి రెడ్డి-కనకమామిడి శివశంకర్‌రెడ్డిలను బిఆర్ఎస్ సినియర్ నాయకుడు మర్పల్లి క్రిష్ణారెడ్డి అభినందించారు.

యువజన సంఘం ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి

కొడంగల్‌లో బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న యువజన సంఘం నాయకులు

కొడంగల్ రూరల్, జులై 6 ప్రభాతవార్తః

డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవ న్‌రాం వర్ధంతిని జరుపుకున్నారు. గురువారం కొడంగల్ అంబే డ్కర్ చౌరస్తాలో యువజన సంఘం, అంబేడ్కర్, కుల సంఘాల నాయకులు బాబు జగ్జీవన్‌రాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో యువజన సంఘం అధ్య క్షుడు కృష్ణంరాజు, సోమశేఖర్, రమేశ్‌బాబు, ఆశప్ప, సూర్య నాయక్, కనకప్ప, భరత్, జగన్‌మోహన్ పాల్గొన్నారు.

బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమాలు

శామీర్‌పేట, జూలై 6, ప్రభాతవార్త

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో బాబుజగ్జీవ న్‌రామ్ విగ్రహాల వద్ద వర్ధంతిని పురస్కరించుకుని ఆయన విగ్ర హాలకు పూలమాలలు వేసి పలువురు నాయ కులు నివాళులు అర్పించారు. గురువారం శామీర్‌పేటలోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్ర హం కు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్ర మంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, మండల దళితసేన అధ్యక్షులు వి.మురళి, నాయకు లు ఎం.రవి, మురళి, డేవిడ్, రాజు,నాయకులు పాల్గొన్నారు.

..మూడుచింతలపల్లి మండలంలో బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహంకు వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని ఆ గ్రామ సర్పంచు జామ్ రవితో పాటు పలువురు నాయకులు పాల్గొ ని పూలమా లలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగ కొల్తూర్ గ్రామం లో మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు ఎన్.కృష్ణ ఆధ్వర్యంలో అంబే డ్కర్ విగ్రహం వద్ద బాబుజ గ్జీవన్‌రామ్ చిత్రపటానికి పలు వురు ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు ఎన్.శిల్ప యాద గిరి, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వెంకగాళ్ల బాలయ్య, మాజీ వార్డుసభ్యులు నల్ల గురువయ్య, నాయకులు వి.రాజు, యాదయ్య, యు.కిష్టయ్య, చంద్రయ్య, వి.అంజనేయులు, వి.మహేష్, వి.నర్సింలు, రమేశ్, సాయిలు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవరయాంజాల్ శాఖ గ్రంధాలయానికి పక్కా భవనం నిర్మాణంలో జాప్యం..?

దేవరయాంజాల్‌లో శాఖ గ్రంధాలయంకు పక్కా భవనం లేక రామాలయంలోని ఓ ఇరుకుగదిలో కొనసాగుతు ఇబ్బందికరంగ మారిన దృశ్యం

శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలోని ఉత్తర ద్వారం దారిలోని ఓ ఇరుకు గదిలో గ్రంధాలయం నడుపుతున్న దృశ్యం

-గ్రంధాలయాన్ని దేవాలయాన్ని ఇరుకు గదిలోకి తరలించి నడుపుతున్న వైనం
-పాఠకులకు గ్రంధాలయం అందుబాటులో లేక వినియోగించుకోలేని పరిస్థితి
-సుమారు 13వేల లైబ్రరీ పుస్తకాలు ఉన్నా నిరుపయోగం
-గ్రంధాలయ భవన నిర్మాణంకు నిధులు 75లక్షల రూపాయలు మంజూరైనా ..నిర్మాణానికి నోచుకోని దుస్థితి

శామీర్‌పేట, జూలై 6, ప్రభాతవార్త

దేవరయాంజాల్‌లోని శాఖ గ్రంధాలయంకు ప్రస్తుతం పక్కా భవనం అంటూ లేకుండా పోయింది. ఉన్న గ్రంధాలయాన్ని కూడ శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలోని ఉత్తర ద్వారం దారిలోని ఓ ఇరుకుగదిలోకి తరలించి ప్రస్తుతం నడుపుతున్నారు. దీంతో గ్రంధాలయంకు వచ్చె పాఠకుల సంఖ్యకూడ పడిపో యింది. కేవలం పత్రికలు చదవటం తప్ప ఇక పుస్తకాలు కూడ చదవని పరిస్థితి దాపురించింది. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాం జాల్ గ్రామంలో ఉన్న శాఖ గ్రంధాలయం పాఠకులకు అందుబాటులో లేక ఇబ్బం దికరంగ మారింది. కొన్నేళ్ల నుంచి ఉన్న గ్రంధాలయ భవనం (కమ్యూనిటీహాల్) శిథిలావస్థలో ఉందని, నూతనంగ గ్రంధాలయ భవనంను నిర్మించటానికి నిధులు సుమారు 75లక్షల రూపాయలు మంజూరు కావటంతో దేవరయాంజాల్ గ్రామం లో ఉన్న ప్రస్తుత గ్రంధాలయంను అక్కడి నుంచి గ్రామంలోని శ్రీసీతారా మచంద్రస్వామి దేవాలయంలోని ఓ ఇరుకుగదిలోకి ఇటీవల మార్చారు. అయితే దేవాలయంలోని ఒక గదిలో సుమారు 13వేల పుస్తకాలు ఏర్పాటు చేసి భద్రపరి చారు. ఆలయ ప్రాంగణంలోని ఇక మరో ఇరుకుగది, స్టోర్ రూమ్‌గ ఉన్న దానిలో పత్రికలు మాత్రం పాఠకులు చదువుకోవటానికి గ్రంధాలయంను ఇటీవల కొన్ని రోజుల నుంచి నడుపుతున్నారు. అయితే కొన్నేళ్ల నుంచి దేవరయాంజాల్ శాఖ గ్రంధాలయంను గత గ్రామపంచాయతీ ఆఫీస్ పక్కన ఉన్న కమ్యూనిటీ హాల్ (గ్రంధాలయ భవనం)లో కొనసాగటం జరిగింది. గత రెండు నెలల క్రితం వరకు నడపటం జరిగింది. ఇక నూతన గ్రంధాలయ భవనంను నిర్మించటానికి నిధులు మంజూరు కావటంతో పక్కా భవనం నిర్మించటానికే ఈ గ్రంధాలయంను దేవాలయంలోని ఓ గదిలోకి తరలించినట్లు మార్చినట్లు స్పష్టం అవుతుంది. నూ తన గ్రంధాలయ భవనంను నిర్మించటానికి నిధులు మంజూరు కావటంతో ప్రస్తు తం మాత్రం ఇరుకుగది స్టోర్ రూమ్‌గ ఉన్నదానిలో నడుపుతున్నారు. గత రెండు నెలల క్రితమే గ్రంధాలయంను ఖాళీ చేయించి ఈ గ్రంధాలయంలో పుస్తకాలను పర్నిచర్‌ను శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలోని ఓ గదిలోకి మార్చారు. సుమారు 13వేల పుస్తకాలు ఉన్నా గ్రంధాలయ భవనం అంటూ లేకపోవటంతో వాటిని దేవాలయంలోని ఓ గదిలో ఏర్పాటు చేశారు. అయితే ఆలయంకు స్టోర్ గదిగా ఉన్న దాన్ని కేవలం పత్రికలు చదవటానికి మాత్రం ఆలయంలోని ఓ గదిని కేటాయించి గ్రంధాలయంను నడుపుతున్నారు. గ్రంధాలయ పాఠకులు, తూం కుంట మున్సిపాల్టీ బిజెపి ఓబిసి మోర్చ అధ్యక్షులు ఆర్.ఎం.నాగరాజుగౌడ్ మాట్లాడుతూ గ్రంధాలయం పాఠకులకు అందుబాటులో లేకుండ పోయిందని అన్నారు. గ్రంధాలయ భవనంకు పక్కా భవనం నిర్మించటానికి స్థలం సమస్య ఉందని అంటున్నారని, దేవరయాంజాల్‌లో ఉంటున్న మున్సిపల్ వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు గ్రంధాలయ భవనం నిర్మించటానికి చర్యలు తీసుకోవటానికి నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. గ్రంధాలయం స్థలం సమస్య ఉంటే గ్రామ ప్రజాప్రతినిధులుగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రంధాలయంను నిర్మించే విషయంలో చర్యలు తీసుకోవటంలో తీవ్ర జాప్యం జరుగుతుందన్నారు. పక్కా భవనం నిర్మించే వరకు పాత గ్రంధాలయ భవనంలోనే నడిపితే బాగుండేదని, రెండు నెలల క్రితం గ్రంధాలయంను ఖాళీ చేసి దేవాలయంలోని ఇరుకుగదిలోకి మార్చటం పట్ల పాఠకులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్ఎం నాగరాజుగౌడ్ అన్నారు. గతంలోనూ గ్రంధాలయ భూమి సమస్య ఉందని మంజూరు ఉన్న నిధులు నిర్మాణం జరగక నిధులు వృధాగ వెళ్లాయని,వేసిన శిలాఫలకం వెక్కి రిస్తుందన్నారు. మళ్లీ గ్రంధాలయ భవన నిర్మాణంకు 75లక్షల రూపాయలు మం జూరు కావటంతో ఈసారి అయినా పక్కా భవనం నిర్మాణం పనులు పూర్తి జరిగే నా అంటూ ఆయనతో పాటు పలువురు పాఠకులు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా మున్సిపల్ వైస్‌చైర్మన్, కౌన్సిలర్లు స్పందించి పక్కా గ్రంధాలయ భవన నిర్మాణం పనులు చేపట్టటానికి స్థలం సమస్యను పరిష్కరించటానికి కృషి చేయాలని, గ్రంధాలయాన్ని వినియోగంలోకి తీసుకరావాలని మున్సిపాల్టీ బిజెపి ఓబిసి సెల్ అధ్యక్షులు ఆర్.ఎం.నాగరాజుగౌడ్ సూచించారు.

అర్హులకు దళితబంధు..గృహలక్ష్మి ఇళ్ల పథకం

-దేవాలయాలు, కులసంఘాల భవనాల అభివృద్ధి
-గ్రామాల్లో సమస్యలు పరిష్కరించేందుకు కృషి: మంత్రి

ఎదులాబాద్‌లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్, జూలై 6, ప్రభాతవార్త:

మేడ్చల్ నియోజకవర్గంలో 1,100 మంది అర్హులైన లబ్దిదారులకు దశలవారిగా దళితబంధు పథకాన్ని అందిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పనాశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని పలు గ్రామాల్లో గురువారం ఆయన పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని గ్రామదేవతల ఆలయాలను సంద ర్శించి ప్రత్యేక పూజలు చేసి నిర్మాణంలో ఉన్న వివిధ దేవాలయాలను మం త్రి పరిశీలించారు. అసంపూర్తిగా ఉన్న దేవాలయాలను మల్లారెడ్డి సేవా ట్రస్టు ద్వారా నిధులు కేటాయించి పూర్తి చేయిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఎదు లాబాద్ గ్రామంలో ప్రత్యేక అభివృద్ధి నిధులు (ఎస్‌డిఎఫ్) రూ.10 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపన చేశారు. రజక, ముదిరాజ్, సంఘాల భవనాల నిర్మాణాలు డబ్బులు లేక పనులు ఆగిపోవడంతో మంత్రి కొబ్బరికాయలు కొట్టి తన సొంత నిధులు కేటాయించి అభివృద్ధి చేయిస్తానని తెలిపారు. అంబేద్కర్ భవనాన్ని సందరి ్శంచి రూ.10 లక్షలతో అభివృద్ధి చేస్తామని, పోచమ్మ గుడి, మల్లన్న గుడిని పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. మల్లారెడ్డి ఆసుపత్రిలో అన్ని రోగాల కు ఉచితంగా చికిత్స అందిస్తున్నామని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో దేవాలయాలు, చర్చిలు, ఈద్గాలను అభివృద్ధి చేసేం దుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని, ఎవరైనా చనిపోతే ట్రస్టు ద్వారా రూ.5 వేలు ఇస్తున్నామని, ప్రతి గ్రామానికి శవానికి ఫ్రీజర్‌బాక్స్ ఇచ్చామని, మండలానికి ఒక వైకుంఠ రథం ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నామని తెలిపారు. మం త్రిని నేతలు శాలువాలతో సన్మానించారు. ఘణాపూర్ అనుబంధ గ్రామాలు ఫకీర్‌టెక్యా, లింగాపూర్‌లను మంత్రి సందర్శిం చి స్థానిక నాయకులతో కలిసి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కరెంట్, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్‌తీగల సమస్యలను పరిష్కరించాలని వారు కోరగా చర్య లు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంత్రి రాక సందర్భంగా ప్రజాప్రతి నిధులు, బీఆర్ఎస్‌పార్టీ నాయకులు గ్రామాల్లో పెద్ద సంఖ్యలో ప్లెక్సీలు, గులా బి జెండాలను ఏర్పాటు చేశారు. మాజీ ఉపప్రధానమంత్రి బాబు జగ్జీవన్‌రాం వర్ధంతి సందర్భంగా ఎదులాబాద్, లింగాపూర్‌లోని ఆయన విగ్రహాలకు మంత్రి మల్లారెడ్డి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దర్గ దయాకర్‌రెడ్డి, సీఎంఆర్ హెల్త్ సీటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, ఎంపిడిఓ అరుణ, పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ నానావత్ రెడ్డియా నాయక్, సర్పంచ్ కాలేరు సురేశ్, ఎంపిటిసి సభ్యులు గట్టగళ్ల రవి, కందుల సరళ, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ ఉప్పులింగేశ్వరరావు, ఆర్‌బిఎస్ జిల్లా స భ్యులు డొంకెన భిక్షపతిగౌడ్, చిలుగూరి మంకయ్య, జడ్పీ ఏఈ జగపతి, కీసం గుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, సొసైటీ డైరక్టర్ చందుపట్ల ధర్మారెడ్డి, కౌన్సిలర్లు బండారి అంజనేయులు, సుర్వి రవీందర్‌గౌడ్, సింగిరెడ్డి సాయిరెడ్డి, మాజీ సర్పంచ్ బెట్ట శంకర్, మాజీ ఎంపిటిసిలు కందుల కుమార్, మంకం రవి, మేకల నర్సింగ్‌రావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ బోనకూర్తి అర్జున్, వార్డుస భ్యులు గుండ్ల అంజనేయులు, చుక్కల రాంచందర్, పూస నందకుమార్, భరత్‌కు గణేశ్, వర్క్ పవన్‌నాయక్, గుగులోత్ కాంతమ్మ, మందుల మయూరి, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్, గ్రామాల బీఆర్ఎస్ అధ్యక్షులు అల్లం శంకర్, వేముల శరత్‌గౌడ్, మాజీ వార్డుసభ్యులు బింగి సురేశ్, మండల కృష్ణ, పసులాది బాల్‌రాజ్, కులసంఘాల నాయకులు పాల్గొన్నారు.

నేడు ఛలో వరంగల్ సభ

-ఎంఆర్‌పిఎస్, దండోరా సభ్యులు విజయవంతం చేయాలి

-ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్‌వై.అశోక్

శామీర్‌పేట, జూలై 6, ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్, మాదిగ దండోరా 7న (శుక్రవారం) నిర్వహిస్తున్న ఛలో వరంగల్ సభను విజయవంతం చేయటానికి ఎంఆర్‌పిఎస్, దండోరా మాదిగలు భారీ సంఖ్య లో అందరు పాల్గొనాలని ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై. అశోక్ పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఎబిసిడి లు సాధించటానికి ఎంఆర్‌పిఎస్ దండోరా ఉద్యమాన్ని నిర్వహిస్తుందన్నారు. గత ఇరవై తొమ్మిది ఏళ్లగ ఎంఆర్‌పిఎస్ మాదిగల హక్కుల సాధనకు, ఎస్సీవర్గీకరణను సాధించటానికి ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ నాయక త్వంలో ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణతో పాటు దేశంలోని అన్ని రాష్ట్రాల మాదిగల కోసం ఎస్సీవర్గీకరణ సాధించటానికి మంద కృష్ణమాదిగ పోరాటాలు చేస్తున్నట్లు తెలిపారు. పిల్లల ఆరోగ్యం గుండెజబ్బుల చికిత్సల కోసం, వికలాంగులకు, వృద్దులకు, వితంతులకు ఫించన్ల సాదనకు ఎంఆర్‌పిఎస్ అధ్యక్షులు మంద కృష్ణమాదిగ అవిరళ కృషి చేశారని ఎన్‌వై అశోక్ పేర్కొన్నారు. వరంగల్‌లో జరిగే ఎంఆర్‌పిఎస్ దండోర మాదిగ సభను విజయవంతం చేయ టానికి భారీ ఎత్తున తరలిరావాలని ఎన్‌వై.అశోక్ కోరారు.

..బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా నివాళులు

..దేవరయాంజాల్‌లోని బాబుజగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద వర్ధంతిని పురస్కరించు కుని పలువురు నాయకులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగ ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్‌వై.అశోక్ మాట్లా డుతూ బాబుజగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. బాబుజగ్జీవన్‌రామ్ వర్ధంతి కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్‌తో పాటు గ్రామ మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, జిల్లా ఎంఆర్‌పిఎస్ నాయకు లు బి.శంకర్‌మాదిగ, కళాకారుడు ఈదిగల్ల మహేందర్, బక్కొళ్ల శ్రీనివాస్, పలువు రు నాయకులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ వర్కర్ల సమ్మె నిరసనలు..

శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ వర్కర్ల నిరసన,ధర్నాలో పాల్గొన్న సిఐటియు మండల నాయకులు ఎం.కిష్టప్ప,శివకుమార్, వలువురు నాయకులు

శామీర్‌పేట, జూలై 6, ప్రభాతవార్త

గ్రామపంచాయతీ వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసనలు, ధర్నాలు చేపట్టారు. గురువారం శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ వర్కర్లు సమ్మె చేస్తూ ధర్నా చేపట్టారు. గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, పిఆర్‌సి ప్రకారం 19వేల రూపా యల వేతనం ఇవ్వాలని కోరారు. అందరికి ఇఎస్ఐ, పిఎఫ్ ఇవ్వాలని కోరారు. ప్రమాదంలో మరణించే కార్మికుల కుటుంబానికి 10లక్షల రూపాయలు ఇవ్వాల న్నారు. మల్టీపర్పస్ పని విధానం రద్దు చేయాలన్నారు. గ్రామపంచాయతీ కార్మిక లకు సకాలంలో వేతనాలు చెల్లించాలని నాయకులు డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంపాయిస్ యూనియన్ (జెఏసి,సిఐటి యు, ఇఎఫ్‌టియు, ఏఇటియు) ఆధ్వర్యంలో సమ్మెలోకి దిగారు. జిల్లా వ్యాప్తంగ గ్రామపంచాయతీ వర్కర్లు సమ్మెకు దిగినట్లు తెలిపారు. శామీర్‌పేట మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు మండల నాయకులు ఎం.కిష్టప్ప, మూడుచింతలపల్లిలో సిఐటియు నాయకులు ఉన్నికృష్ణన్, మేడ్చల్ మండలంలో సిఐటియు నాయకులు అశోక్, కీసరలో ఎన్.శ్రీనివాస్, ఘట్‌కేసర్‌లో సబిదాల ఆధ్వర్యంలో మండలాల తహసీల్దార్ల కార్యాలయాల వద్ద గ్రామపంచాయతీ వర్కర్లు సమ్మెకు దిగి ఆందోళన వ్యక్తం చేశారు.

పైవేటు పాఠశాలలు నిబంధనలు పాటించాలి

ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి : ప్రైవేటు పాఠశాలలు కచ్చితమైన నిబంధనలు పాటించాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి సూచించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలోని ప్రైవేట్ పాఠశాలలు యాజమాన్యం మరియు ప్రిన్సిపాళ్లతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రేణుకాదేవి మాట్లాడుతూ....ప్రతి ప్రైవేట్ పాఠశాల తప్పని సరిగా యాజమాన్య బోర్డు మరియు గవర్నింగ్ బాడీని నియమించుకోవాలన్నా రు.ఇట్టి బోర్డు సభ్యులు తప్పనిసరిగా నెలవారి సమావేశాలు నిర్వహించు కోవాలని అదే విధంగా తల్లిదండ్రులతో ప్రతినెల తప్పనిసరిగా సమీక్షా సమావే శాలు నిర్వహించాలని సూచించారు.భద్రతా,ఆరోగ్య,పరిశుభ్రతా కమిటీల ఆధ్వ ర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల దుర్వినియోగం సరియైన విధంగా ఇంటర్ నెట్ వాడకంపై అవగాహన కల్గించాలన్నారు.నియమ నిబంధనలకు లోబడి ఫీజులు ఉండాలని,ఎట్టి పరిస్థితుల్లో పాఠశాలలో నోటుపుస్తకాలు,యూనిఫాం అమ్మకూడదని ఆమె స్పష్టం చేశారు. స్కూల్ బస్సులు తప్పనిసరిగా భద్రతా నియమాలు పాటించాలని బస్సులో విద్యార్థుల పూర్తి రక్షణకై రోడ్డు సైడ్ పాఠశాలలు తప్పనిసరిగా రోడ్డుపై జీబ్రా క్రాసింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పాఠశాలల్లో తప్పనిసరిగా అగ్నిమాపక భద్రతా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు.విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధిని దృష్టియందుంచుకొని ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలను పాఠ్యప్రణాళికతో భాగం చేయాలన్నారు.పాఠశాల భవనాలు పూర్తి భద్రతతో కూడి ఉండాలని ఓపెన్ కారిడార్ ఉన్న అంతస్థులలో గ్రిల్స్ ఏర్పాటు చేయాలని విద్యార్థులకు గాలి,వెలుతురు ధారాళంగా వచ్చే విధం గా సంఖ్యకు తగిన విధంగా తరగతి గదులు ఉండాలని తెలిపారు.తాగునీటి వసతి,పరిశుభ్రతా ఏర్పాట్లు,బాలబాలికలకు వేరు,వేరుగా టాయిలెట్ సౌకర్యం ఉండాలన్నారు.ప్రతి పాఠశాలలో సేఫ్టీ నోటిస్ బోర్డు ఉండాలని పేర్కొన్నారు. విద్యాబోధనకు డివైడ్‌బివైడ్ లోబడి వారి జీతభత్యాలు ఉంచాలన్నారు. పదవత రగతిలో ఉత్తమ ఫలితాలకై ఇప్పటినుంచే పకడ్బందీ ప్రణాళికలు రూపొందిం చుకొని కచ్చితంగా అమలు చేయాలన్నారు.జూలై1 నుండి జూలై31 వరకు పఠనోత్సవ కార్యక్రమాలు నిర్వహించాలని ఇందులో భాగంగా జూలై10 నుండి జూలై15 వరకు గ్రంధాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. విద్యార్థులపై యూనిఫాం,బ్రై.బెల్ట్ ,పుస్తకాలు,నోటు పుస్తకాలు,ఫీజుల వల్ల అధిక ఆర్థికభారం పడకుండా సేవా దృక్పథంలో పాఠశాలలు నడపాలని జిల్లా విద్యాధికారి రేణుకాదేవి తెలిపారు.ఈ సమావేశంలో జిల్లాలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల యజమాన్యాలు,ప్రిన్సిపాళ్లు,పాల్గొన్నారు.

దళితజనోద్ధరణకు జగ్జీవన్‌రాం సేవలు: పావని

ఘట్‌కేసర్, జూలై 6, ప్రభాతవార్త: దళిత జనోద్ధరణకు బా

సిఎం సహాయనిధి చెక్కు అందజేత

లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి జూలై6,ప్రభాతవార్త :

సిఎం సహాయనిధి పేదలకు వరంగా మారిందని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పేర్కొన్నారు.గురువారం తలకొండపల్లి మండల పరిధిలోని వీరన్నపల్లి గ్రామానికి చెందిన బండారి జంగమ్మకు మంజూరైన 2లక్షల 50వేల రూపాయల చెక్కును ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ జంగమ్మ కుమారుడు బండారి రవి యాదవ్‌కు అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సిఎల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ గుండ్రాతి నాగమణి లింగం గౌడ్,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

తలకొండపల్లి జూలై6,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన సప్పిడి వెంకటయ్య కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించారు.ఈ విసయం తెలుసుకున్న సర్పంచ్ శ్యాంసుందర్ రెడ్డి ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని కోరుకుంటూ ఆర్థిక సహాయం 3వేల రూపాయలను అందజేశారు.అదే విధంగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.3వేల సాయం చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

మహేష్‌ను పరామర్శించిన బిజెపి నాయకులు

మండల పరిధిలోని రాంపూర్ గ్రామానికి చెందిన మాజీ బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు మహేష్ నాన్న గురువారం మరణించడంతో మండల నాయకులు మహేష్ ఇంటికి వెళ్లి వారిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు తిరుమణి రవి గౌడ్,బిజెవైఎం రాష్ట్ర అదనపు కార్యదర్శి నిలకంఠం పాండు,బిజెపి సీనియర్ నాయకులు దూగ్గపూరం కుమార్,బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పోతుగంటి మహేష్,రాంపూర్ బిజెపి గ్రామ కమిటీ అధ్యక్షుడు ప్రవీణ్,వినోద్,శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

గట్టుఇప్పలపల్లిని మండలంగా ఏర్పాటు చేయాలి

నిరహార దీక్ష చేస్తున్న జేఏసి నాయకులు

తలకొండపల్లి జూలై6,ప్రభాతవార్త :

తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని చేపట్టిన నిరహార దీక్ష గురువారంతో 4వ రోజు చేరుకుంది.ఈ సందర్భంగా పలువురు జేఏసి కమిటీ నాయకులు మాట్లాడుతూ...గట్టుఇప్పలపల్లి గ్రామం మండలమయ్యే వరకు ఈ దీక్ష కొనసాగుతుందని జెఏసి కమిటీ నాయకులు తెలియజేశారు.అన్ని వసతులు కలిగిన మా గ్రామాన్ని మండలంగా ప్రకటించకపోతే ఈ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని జెఏసి నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జెఏసి చైర్మన్ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,జెఏసి వైస్ చైర్మన్ వైస్ ఎంపిపి మ్యాక శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ బాలస్వామి,జెఏసి కోశాధికారిగా రేణు రెడ్డి,జెఏసి ముఖ్యసలహాదారులు తక్కల్లపల్లి రాజేందర్,జెఏసి సోషల్ మీడియా కన్వీనర్ పవన్ వాల్మికి,జెఏసి సభ్యులు దామోదర్,దుబ్బ చెన్నయ్య,కొమ్ము చెన్నయ్య,చంద్రశేఖర్ రెడ్డి,శరత్ చంద్ర,శెట్టి రాజశేఖర్,కిషన్ వాల్మికి,గుండ్రాతి జంగయ్య,కోల రమేష్,కళ్యాణ కర్,లక్ష్మణ రావు ఆలూరి పాండు,ఏదుల రాజు,ముకురాల ఆంజనేయులు గౌడ్,ముకురాల అశోక్ గౌడ్,కావలి,కృష్ణ,వడ్డే రాజు,అవురుచింతల జగన్,భరత్ రెడ్డి,నరేందర్ గౌడ్,కావలి సురేష్,ప్రజలు,మహిళలు ,తదితరులు పాల్గొన్నారు

ఎంపిడివోకు గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె నోటీసు

శంకర్‌పల్లి ఎంపిడివోకు సమ్మె నోటీసు ఇచ్చిన గ్రామ పంచాయతీ కార్మికులు

శంకర్‌పల్లి, జూలై 06 ప్రభాతవార్త:

శంకర్‌పల్లి ఎంపిడివోకు గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ శంకర్‌పల్లి మండలంలోని గ్రామపంచాయతీ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ముఖ్యంగా వారిని రాష్ట్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయడం లేదని తెలిపారు. అదేవిధంగా జీవో 51 తీసుకొచ్చి మల్టీపర్పస్ వర్క్ విధానాన్ని అమలు చేస్తున్నారని, కనీస వేతనాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం వారి శ్రమను దోచుకుంటుందని అన్నారు. బీమా సౌకర్యం కల్పించడం లేదని అన్నారు. ఈ డిమాండ్ల సాధనకే తెలంగాణ గ్రామ పంచాయత్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సమ్మె చేయాలని పిలుపునిచ్చారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు మల్లారెడ్డి నరసింహ, గ్రామ పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

గోపాల్ పాసుబుక్కును రద్దు చేయాలి

తలకొండపల్లి జూలై6,ప్రభాతవార్త :

తలకొండపల్లి గ్రామ శివారులో గల సర్వే నెంబర్ 4 మరియు 19లలో కండే గోపాల్ తండ్రి చంద్రమౌళి వ్యవసాయ భూమి ఉన్నది ఈ భూమిని కొన్ని సంవత్సరాల క్రితం వివిధ వర్గాల ప్రజలకు వ్యాపార నిమిత్తం..ఇండ్లు కట్టుకోవడానికి స్థలం విక్రయించాడు. కొనుగోలు దారులు గ్రామపంచాయతీ అనుమతితో ఇండ్లు కట్టుకుని ఇంటి పన్ను,కరెంట్ బిల్లులు కూడా చేల్లిస్తున్నారని కానీ కండే గోపాల్‌కి నూతన పట్టా పాసుబుక్కు రావడంతో అతను రైతు బంధు పొందుతున్నారని అదే విధంగా కొనుగోలు దారుల నుండి డబ్బుల వసూలు చేస్తున్నారని కావున కండే గోపాల్ పట్టా పాసు బుక్కును రద్దు చేసి బాధితులకు న్యాయం చేయాలని బాధితులు ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేసి విన్నవించుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పద్మ నర్సింహా,చాలిచిమాల మల్లేష్, బాధితులు,తదితరులు పాల్గొన్నారు.



ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

నందిగామలో బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళులర్పిస్తున్న జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్

హిమయత్‌నగర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించిన ఆ సంఘం ప్రతినిధులు

బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న మధుసూదన్‌రెడ్డి

జగ్జీవన్‌రామ్ సేవలు మరువలేనివి

నందిగామ మండలంలో...

నందిగామ జూలై6,ప్రభాతవార్త : దళిత బహుజనుల సంక్షేమం కోసం అవిశ్రాంతంగా కృషి చేసిన భారత ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జాతికి చేసిన సేవలు చిరస్మరణీయమని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్ అన్నారు.దళిత బహుజనుల జీవితాల్లో వెలుగులు నింపిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం నందిగామ మండల కేంద్రంలో ఉన్న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్,వార్డుమెంబర్ తుప్పుడు కృష్ణ,నాయకులు చెన్నగళ్ల వెంకటయ్య, తుప్పుడు నర్సింలు,ఎర్రగారి రమేష్,కోర్న నర్సింలు,శివ్వగళ్ల రమేష్,పబ్బతి నర్సింగ్ రావు,ఎర్రగారి నరేష్,అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మొయినాబాద్ మండలంలో...

మొయినాబాద్, జూలై 6 ప్రభాతవార్త: భారత దేశ తొలి ఉపప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పలువురు వక్తలు కొనియాడారు. హిమయత్‌నగర్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. మొయినాబాద్ మండలంలోని ఇమేజ్ నగర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు కంచర్ల శేఖర్ అధ్యక్షతన ఘనంగా బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి హిమయత్‌నగర్ గ్రామ సర్పంచ్ మంజుల రవి యాదవ్, మండల జడ్పీటిసి కాలే శ్రీకాంత్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు గునుగుర్తి జవాన్ తదితరులు పాల్గొని బాబూ జగ్జీవన్‌రామ్‌కు నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇటు దేశానికి అటు జాతికి ఎనలేని సేవలు చేసి దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సరదానగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రహూప, సరదానగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ డబ్బు రాజు, హిమాయత్‌నగర్ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు రెడ్డిపల్లి సుమన్ షాబా దర్శన్, రాఘవేందర్ యాదవ్, మాల స్వామి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నమంగళారం గ్రామంలో..

అణగారిన వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ అని మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గన్నేపాగ నర్సింగ్‌రావు అన్నారు. చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిన్నమంగళారం గ్రామంలో భారత తొలి మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుక గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బ్యాగరి రాములు, గన్నేపాగ పద్మారావు, బొర్ర శంకర్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగులపల్లి రాములు, ఉపాధ్యక్షుడు గన్నేపాక పాండు, వర్కింగ్ ప్రెసిడెంట్ పులగూర్ల శ్రీకాంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గడ్డమీది రాజగోపాల్ గౌడ్, కాంగ్రెస్ ఓబిసి అధ్యక్షుడు ప్రొద్దుటూరి భిక్షపతిగౌడ్, మైనార్టీ అధ్యక్షుడు అంజద్, నాయకులు గన్నేపాగ శేకర్, అప్పరెడ్డిగూడ నరేష్, బొర్ర భాస్కర్, త్యామ శ్రీకాంత్, విజయ్‌కుమార్, వెంకటయ్య, అంతయ్య, నర్సింలు, సాదిక్ పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో....

షాబాద్, జూలై 6, ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు బాబు జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలుగంటి మధుసూదన్‌రెడ్డి, టీపీసీసీ ప్రతినిధి పామెన భీంభరత్ తెలిపారు. గురువారం మండలంలోని షాబాద్, నాగర్‌గూడ, పోతుగల్‌లో బాబు జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... బాబు జగ్జీవన్‌రామ్ యాభై ఏళ్ల రాజకీయ జీవితంలో 40ఏళ్లు మంత్రిగా పనిచేసిన గొప్ప నేత అని తెలిపారు. ఆయన బడుగు, బలహీన వర్గాల, దళితుల అభ్యున్నతి కోసం అనునిత్యం కృషి చేశారన్నారు. ప్రస్తుత కాలంలోని యువతీ,యువకులు ఆయనను ఆదర్శంగా తీసుకుని సమాజంలో గొప్ప పేరు తెచ్చుకోవాలన్నారు. యువతీ,యువకులు గొప్పగొప్ప నాయకులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి చెన్నయ్య, పార్టీ మండల అధ్యక్షులు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ ఆశోక్, సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి, నాయకులు వెంకట్‌రెడ్డి, రవీందర్, సుభాష్‌రెడ్డి, కిషోర్, నర్సింలుగౌడ్, గౌరీశ్వర్, సంజీవరెడ్డి, కృష్ణారెడ్డి, యాదయ్య, శేఖర్, మల్లేష్, కొండల్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డిల్లీలో సమతా ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న పామెన భీం భరత్

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకుని చేవెళ్ల మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వెసి నివాళులర్పిస్తున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్పల్లి క్రిష్ణారెడ్డి, కోష్ణంకి సుదర్శన్, రాముగౌడ్, సిద్ది రాజు, పోట్ల దయాకర్, కందవాడ మాజిక్యం, మర్పల్లి సాయి, చిన్నేంకి శ్రీనివాస్ తదితరులు (చేవెళ్ల - ప్రభాతవార్త)

ఆర్భాటం కోసమే ప్రారంభమా : బిజెపి నేత తల్లోజు ఆచారి

మాడ్గుల,జూలై06,ప్రభాతవార్త:-

మండలంలోని అందుగుల విద్యుత్ సబ్‌స్టేషన్ కల్పకుర్తి శాసన సభ్యులు గుర్క జైపాల్‌యాదవ్ మంత్రి సబిత ఇంద్రారెడ్డితో ఆరుబాటం కోసమే ప్రారంభించారని జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు,బిజెపి రాష్ట్ర నాయకులు తల్లోజు ఆచారి అన్నారు.గురువారం మాడ్గుల మండలంలోని అందుగులలో ఆయన పర్యటించారు.ఈసందర్భంగా అందుగుల నుండి గిరికొత్తపల్లి వంతెన నిర్మాణం అవసరమైన ప్రాంతాన్ని ఆయన సందర్శించారు.అనంతరం నిరుపయోగంగా ఉన్న సబ్‌సేష్టన్‌ను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ రైతుల అవసరాల కోసం కోట్ల రూపాయలు వేచించి నిర్మించిన సబ్‌సేష్టన్ గత సంవత్సరం జూన్‌లో అందుబాటులోకి తెచ్చిన నేటికి రైతులు విద్యుత్ సమస్యలు అనుభవిస్తున్నారని అన్నారు.సిబ్బంది లేరన్న సాకుతో సంవత్సరాలు గడుపుతారా అని ప్రశ్నించారు.గత ఐదు క్రితం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ రాఘనందన్‌రావు అందుగుల గ్రామాని సందర్శించిన సందర్భంగా గ్రామాస్థులు వంతెన అవసరం అయిన ప్రాంతాని సందర్శించాలని కోరడంతో అయన పరిశీలించి తక్షణమే ప్రత్యేక నిధుల ద్వార పనులు చేపట్టాలని పంచాయితీరాజ్‌శాఖ అధికారులను అదేశించినప్పటికీ నేటికి పనులు ప్రారంభం కాకపోవడం ఆశాస్పదం అన్నారు.రైతులు పంట పొలాలకు

విద్యుత్ సమస్యలపై మాట్లాడుతూన్న ఆచారి

వెళ్లిన తర్వాత వర్షం పడితే ఇంటికి చెరడం కష్టమైందని రైతులు కనిస అవసరాలు తీర్చలేని ప్రభుత్వం ఎందుకని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్,నాయకులు దండు శ్రీనివాస్‌గౌడ్, కమేలేష్, అందుగుల వెంకటేష్,జంగయ్య,చిత్తపురం శ్రీను,నిరంజన్‌గౌడ్,కాటమయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చదువులో మెరిసిన విద్యా కుసుమం శ్రీనిత

-రాష్ట్రపతి చేతుల మీదుగా స్వర్ణపతకం పొందిన వైనం

-సరస్వతి పుత్రికను అభినందించిన సర్పంచ్ రమేష్ గౌడ్

బెంగుళూరులో రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాన్ని అందుకుంటున్న విద్యార్థిని శ్రీనిత

నందిగామ జూలై6,ప్రభాతవార్త :

చదువులో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారం పతకం అందుకున్న గ్రాడ్యుయేషన్ విద్యార్థినితో షకాని శ్రీనితను అభినందిస్తూ సర్పంచ్ ఎనుగొండ రమేష్ గౌడ్,ఉప సర్పంచ్ జింకల సుజాత చంద్రశేఖర్‌లు,గ్రామస్థులు,హోర్షం వ్యక్తం చేస్తున్నారు.నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన తోషకాని చంద్రశేఖర్,గౌరమ్మ దంపతుల కుమార్తె శ్రీనిత బెంగుళూరు పట్టణంలో శ్రీ సత్యసాయి హ్యుమన్ ఎక్సేలెన్స్ విద్యాసంస్థలో గ్రాడ్యుయోషన్ పూర్తి చేసింది.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంలో జరిగిన కాన్వికేషన్ సమావేశంలో సబ్జెక్టుల వారిగా గ్రాడ్యుయేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన శ్రీనితకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బంగారు పతకం అందజేశారు.దేశవాళిగా రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకం అందుకొని రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం రంగాపూర్ గ్రామానికి వన్నె తెచ్చిన శ్రీనితని మండల ప్రజలు,గ్రామస్థులు అభినందనలు తెలుపుతూ ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

యాచారంలో సమ్మెలో పాల్గొన్న గ్రామపంచాయితీ కార్మికులు

తలకొండపల్లిలో సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది,సిఐటియు నాయకులు

యాచారం, జూలై 6 ప్రభాతవార్త

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామపంచాయితీ కార్మికులు గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేపట్టారు. సమస్యల పరిష్కరించాలంటూ నినాదాలు చేశారు. మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, రూ. 10 లక్షలు భీమా సౌకర్యం కల్పించాలని, సర్వీస్ క్రమబద్దీకరించాలని, వేతనాలను పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టారు. తెలంగాణ గ్రామపంచాయితీ ఉద్యోగ కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గా ర్ల పాండు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ చందునాయక్ హాజరై సమ్మెను ప్రారంభించి సమ్మెకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. వారి సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ధర్మానగూడ సర్పంచ్ భాషయ్య, పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, జిల్లా కార్యదర్శి గణేష్, జిల్లా నాయకులు భూషణ్, మహేందర్, బుగ్గ రాములు, ఉపసర్పంచ్ పాండుచారి, నరేందర్, రాము, కృష్ణ, జగన్, లాలు, గ్రామపంచాయితీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తలకొండపల్లి మండలంలో ...

తలకొండపల్లి జూలై6,ప్రభాతవార్త : గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం తలకొండపల్లి మండల కేంద్రంలో ఎంపిడివో కార్యాలయం ఎదుట మొదటి రోజు సమ్మె చేశారు.సిఐటియు మండల కన్వీనర్ గుమ్మడి కురుమయ్య అధ్యక్షతన సమ్మె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం తక్షణమే పర్మినెంటు చేసి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిపి కార్మికుల మండల అధ్యక్షురాలు బెగరి యాదమ్మ,కో కన్వీనర్ రవనీల మండల కమిటీ సబ్యులు యాదయ్య, జంగయ్య,రాములు లక్ష్మిదేవి,బిక్షపతి అలివేలతో పాటు 80మంది కార్మికులు సమ్మెలో తదితరులు పాల్గొన్నారు.

షాబాద్ మండలంలో...

షాబాద్, జూలై 6, ప్రభాతవార్త : గ్రామపంచాయతీ కార్మికుల హక్కులను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు గురువారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామపంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేసి, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 51జీవోను రద్దు చేయాలని, మల్టీపర్పస్ పని విధానాన్ని రద్దు చేయాలని, కారోబార్, బిల్ కలెక్టర్‌లను సహాయ కార్యదర్శులుగా నియమించాలన్నారు. అలాగే ఈఎస్ఐపీఎస్ సౌకర్యం కల్పించాలని, ప్రమాదభీమా రూ.10లక్షలు ఇవ్వాలని తదితర డిమాండ్లతో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెబాట పట్టారన్నారు. గ్రామపంచాయతీ కార్మికులు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని కార్మికులు కార్మికుల చట్టాల ప్రకారం సమ్మె చేస్తున్న కార్మికులను సర్పంచ్, సెక్రటరీలు బెదిరించడం మానుకోవాలని లేకుంటే తీవ్ర పరిణాలు ఉంటాయని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భీమయ్య, నరసింహా, కారోబార్లు నరసింహ్మా, అమరేందర్‌రెడ్డి, మురళి, రాఘవేందర్, అంజయ్య, సుగుణమ్మ, స్వరూప, సాయిలు, రవి, అనంతయ్య, గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు ఉన్నారు.

షాబాద్‌లో ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులు

పరికిషన్‌రెడ్డిని పరామర్శించిన క్యామ మల్లేష్

పరికిషన్‌రెడ్డిని పరామర్శిస్తున్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్

యాచారం, జూలై 6 ప్రభాతవార్త

మండలంలోని తాడిపర్తి గ్రామానికి చెందిన పరికిషన్‌రెడ్డి ఇటీవల గాయపడడంతో గురువారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గురువారం వారి నివాసంలో పరామర్శించా రు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, బిలకంటి శేఖర్‌రె డ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాశ్చ భాష, గ్రామశాఖ అధ్యక్షులు మల్లేష్, ప్రధాన కార్యదర్శి పాండు, మాజీ సర్పంచ్ వెంకటమ్మ, డైరెక్టర్ శశికళ పాల్గొన్నారు.

రైతు బీమా కోసం దరఖాస్తులు చేసుకోవాలి

బొంరాస్‌పేట, జులై 6 ప్రభాతవార్తః రైతు బీమా పథకం కోసం రైతులు దరఖాస్తు లు ఈ నెల 10 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చునని రైతుబంధు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రైతు బీమా కోసం పట్టాదారు 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసు కలిగి ఉండాల న్నారు. పట్టాపాసు బుక్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్ కార్డు, దరఖాస్తు ఫారం తీసుకొని వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. రైతు బీమా పథకానికి దరఖాస్తులు చేసుకునే వారు పట్టాదారు మాత్రమే స్వయంగా రావాల్సి ఉంటుం దన్నారు. ఇతర వ్యక్తుల నుంచి దరఖాస్తులను తీసుకోబడవన్నారు.

ప్రజా సేవలో ముందుంటా

**కీసర,జులై6,ప్రభాతవార్తఃఃః

10నుండి రైతుబీమా పథకానికి నమోదు ప్రక్రియ

పూడూరు, జూలై 6, ప్రభాతవార్త :

ఈ నెల 10వతేదీనుండి రైతుభీమా పథకానికి నమోదు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి తులసీరాం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పథకానికి జూన్ 18 వరకు పాస్‌బుక్‌లు పొంది,18నుండి 60 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న రైతులు అర్హులని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఆదేశం మేరకు రైతుభీమా పథకానికి నమోదు ప్రక్రియను నిర్వహిస్తున్నందున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు వినతి

ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు వినతి పత్రం అందజేస్తున్న గుండ్లపోచంపల్లి మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

మేడ్చల్, జులై 6. ప్రభాతవార్త ఃి

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలోని అభివృద్ధి పనులకు నిధులు మంజూరి చేయాలని కోరుతూ ఎమ్మెల్సీ శంబీపూర్ రాజుకు మున్సిపల్ పాలకవర్గ సభ్యులు వినతి పత్రం అందజేశారు. మున్సిపాలిటిలోని అన్ని వార్డుల్లో సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజి, వీది దీపాలు ఏర్పాటుకు నిధుల మంజూరి చేసి సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్సీని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, హేమంత్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, బాలరాజ్, కో ఆప్షన్ సభ్యుడు చిన్నపురెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు జనార్థన్‌రెడ్డి, సుధాకర్, ఫిలిప్స్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది

గౌడవెల్లిలో అంగన్‌వాడి భవణాన్ని ప్రారంభించిన హరివర్థన్‌రెడ్డి

మేడ్చల్, జులై 6. ప్రభాతవార్త ఃి

గ్రామాభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని గౌడవెల్లి గ్రామానికి చెందిన మూడుచింతలపల్లి మండల జడ్పిటిసి హరివర్థన్‌రెడ్డి అన్నాడు. మేడ్చల్ మండలంలోని గౌడవెల్లి గ్రామంలో హెచ్ఎం క్లూస్ సహకారంతో నిర్మించిన అంగన్‌వాడి కేంద్ర భవణాన్ని గురువారం హరివర్థన్‌రెడ్డి ప్రారంభించాడు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడి భవణం నిర్మాణానికి దాతల సహకారం అభినందనీయమని తెలిపాడు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్, వార్డు సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు

శంకర్‌పల్లి, జూలై 06 ప్రభాతవార్త:

మహేశ్వరం నియోజకవర్గానికి ముఖ్యమంత్రి కెసిఆర్ మెడికల్ కాలేజీ మంజూరు చేయడం పట్ల శంకర్‌పల్లి మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మారేపల్లి పాపారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సికెం కెసిఆర్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మార్కెట్ కమిటీ చైర్మన్ పాపారావు మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం పట్ల సిఎం కెసిఆర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు.

నాగారం మున్సిపాలిటీని దశల వారీగా అభివృద్ధి చేస్తా

భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

కీసర,జులై6,ప్రభాతవార్తఃి

నాగారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో దశల వారీగా అభివృద్ధి చేస్తానని మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో దత్తాత్రేయ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ పనులకు మున్సిపల్ నిధులు 4 లక్షల 50 వేల రూపాయలతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాలనీలలో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని తెలిపారు.ప్రతి వార్డులో మున్సిపల్ నిధులు అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండారి మల్లేష్‌యాదవ్,నాయకులు అన్నంరాజు సురేష్,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలి

ధారుర్ జూలై6,ప్రభాతవార్త :

గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం ఉద్యోగులగు గుర్తించి పర్మినెంట్ చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు మైపాల్ అన్నారు.మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ముందు గురువారం సమ్మె నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు అధ్యక్షుడు మాట్లాడుతూ...గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,పంచాయతీ కార్మికులకు జిఓ నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వేతనాలు ఇవ్వాలని అన్నారు.మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్ నియమించి ,ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు 10 లక్షల నష్టపరిహారం అందించాలన్నారు.కార్యక్రమంలో సిఐటియు రైతు సంఘం గిరిజన సంఘం జిల్లా నాయకులు శ్రీనివాసు,సుదర్శన్, లక్ష్మయ్య, కార్మికులు, అనంతరాజు,రాములు,రవి,అశోక్,నర్సింలు,పెంటయ్య,శ్రీశైలం,మల్లయ్య,అనంతయ్య,అశోక్,అంజయ్య పాల్గొన్నారు.

సమ్మె చేస్తున్న కార్మికులు సిఐటియు నాయకులు

సేవనా.!... స్వలాభామా.!

-ప్రజల మధ్యకు ఫౌండేషన్ పేరుతో..
-నెలలు గడువక ముందే పార్టీ కండువానా..
-కల్వకుర్తిలో కనుమరగువుతున్న వంశీచంద్‌రెడ్డి
-సుంకిరెడ్డి రాకతో కాంగ్రెస్‌లో జోష్ పెరిగేనా.?
-కలయికనా.... సుంకిరెడ్డి అధిపత్యమా.?

మాడ్గుల, జూలై 06 ప్రభాతవార్త:

పల్లెల్లో సమస్యలతో పోరాడుతున్న బడుగు, బలహీన వర్గాల ప్రజలకు చేయూతనిస్తూ నేనున్నాననే భరోసాను కల్పిస్తూ ప్రతి పల్లెల్లో, ప్రతి మనిషి గుండెల్లో ముద్ర వేసుకునే విధంగా ఫౌండేషన్ పేరుతో ఎన్ఆర్ఐ గ్రీన్ కార్డు కలిగిన వ్యక్తి ప్రజల సేవే పరమార్థమంటూ కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి పల్లెన పేదోడికి అండగా ఉంటూ ఫౌండేషన్ పేరుతో అదుకుంటూ తనదైన శైలిలో ప్రజల మధ్యలోకి దూసుకెళ్లారు. స్వాతంత్ర్యం సిద్ధించిన నాటి నుంచి ఎంతో మంది రాజకీయ నాయకులు, పాలకులు రాజ్యాలను పరిపాలించారు కానీ ఏ ఒక్క నాయకుడు పూర్తి స్థాయిలో పేదోడి ఆకలి తీర్చేందుకు ఆలోచించలేదు. ఎన్నో కష్టాలు పడుతూ కన్న బిడ్డలను సైతం కూడుకు ఇబ్బందులకు గురి చేస్తూ నానా తంటాలు పడిన పల్లె వాసులను ఆదుకునేందుకు ఒక్కసారిగా ఫౌండేషన్ పేరుతో పల్లెల్లో కనిపించే సరికి మాకంటూ ఓ సేవకుడు వచ్చాడని, ఇక మా కష్టాలు తీరాయని పల్లె జనాలు మురిసిపోయారు. ఆపద వచ్చిందని కబురు పంపితే చాలు క్షణాల్లో కష్టాలన్నింటిని తీర్చి నేనున్నానని కల్పించిన భరోసా ప్రజల గుండెల్లో కొన్నాళ్లకే నిరాశ పుట్టించింది. రాజకీయాలతో సంబంధం లేకుండా నియోజకవర్గంలోని ప్రతి పల్లెలోని గడప గడపకు ఫౌండేషన్ ద్వారా సేవలందించి నేడు ఒక్కసారిగా రాజకీయ ముసుగు వేసుకోవడంతో ప్రజలకు మినుగుడు పట్టడం లేదు. సేవే సన్మార్గమనుకొని ఎన్నో డబ్బులు వెచ్చించి ప్రజల వద్దకు వెళ్లి సేవలందిస్తూ ఏ స్వార్థం లేకుండా మాకంటూ ఓ సేవకుడు దొరికాడని ఆనంద పడుతున్న తరుణంలో ఒక్కసారిగా ఆనంద పడుతున్న ప్రజల గుండెల్లో గుబులు పుట్టించారు. తన స్వలాభం కోసమే ఫౌండేషన్‌ను స్థాపించి సుమారు 10 నెలలుగా ఎన్నడు లేని విధంగా సేవలనందిస్తూ ప్రజలకు దగ్గరవుతూ పార్టీ కండువా కప్పుకొని కనిపించడంతో కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. ఇదంతా చూస్తే... ఇన్ని రోజులు చేసిన సేవంతా తాను రాజకీయాల్లో ఎదగడానికేనని నిర్ధారణమవుతుంది. నాగర్‌కర్నూల్ జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంలోని వెల్దండ మండలం చౌదర్‌పల్లి గ్రామానికి చెందిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అమెరికాలో గ్రీన్ కార్డు హోల్డర్‌గా స్థిరపడ్డాడు. అమెరికాలో తనకంటూ ఓ హోదాను సంపాదించుకొని ఎంతో డబ్బును సంపాదించి తాను పుట్టిన గడ్డకు సేవలందించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్‌ను స్థాపించాడు. ఐక్యత ఫౌండేషన్‌ను స్థాపించి ప్రతి మండలంలో 10 నుంచి 15 మంది సైనికులను ఏర్పాటు చేసుకొని వారికి జీతభత్యాలను అందించి ప్రతి మండలంలోని గ్రామాల్లో, తండాల్లో ఫౌండేషన్ సేవలను విస్తృతంగా చేపట్టారు. ఫౌండేషన్ సేవలతో ప్రజలకు ఎంతో చేరువయ్యారు. రాజకీయాలతో సంబంధం లేకుండా సేవలందించడంతో ప్రజలు గుండెల్లో పెట్టుకొని ఆరాధించడం ప్రారంభించారు. ఫౌండేషన్ ద్వారా చేపట్టిన సేవలన్ని తాను రాజకీయాల్లోకి ఎదగడానికేనని కనిపెట్టలేకపోయారు. ఎలాంటి నాయకుడిని అయిన రాజకీయం అనే ముసుగులో చేస్తున్న పనులు ఏ నాటికి కూడా ప్రజల సమస్యలను పూర్తి స్థాయిలో పట్టించుకోకుండా తాను, తన అనుచరగణం అభివృద్ధి చెందడానికే ఉపయోగపడుతుంది కాని సామన్య ప్రజల అభివృద్ధికి దోహద పడదని నిరూపణ అయ్యింది. అదే కోవలకి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రావడంతో ఒక్కసారిగా నియోజకవర్గ ప్రజలు నిరాశ చెందుతున్నారు. ఫౌండేషన్ స్థాపన తన స్వలాభం కోసమేనా లేక సేవ చేయడానికా అన్న ప్రశ్నలు ప్రజల గుండెల్లో గుచ్చుకుంటుంది.

సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి రాకతో కల్వకుర్తిలో జోష్ పెరిగేనా.?

కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరుపున 2014 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీ చేసి విజయం సాధించడంతో పాటు కాంగ్రెస్ పార్టీ దేశ స్థాయిలో ఉన్న నాయకులతో సత్సంబంధాలు కొనసాగించారు చల్లా వంశీచంద్‌రెడ్డి. ఎమ్మెల్యేగా కొనసాగుతున్న సందర్భంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని ప్రతి పల్లెన తన కార్యకర్తకు అందుబాటులో ఉండి ప్రతి సమస్యను పరిష్కరించి నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్రంలో పార్టీ అధికారంలో లేకపోయిన కృషి చేస్తూ ముందుకు సాగారు. 2018 ఎన్నికల్లో చల్లా వంశీచంద్‌రెడ్డి ఓటమి పాలు కావడంతో నియోజకవర్గానికి చుట్టపు చూపుగా రావడంతో పూర్తి స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలహీనపడిందనే చెప్పుకోవచ్చు. కార్యకర్తకు నాయకుడి అండదండలు ఉంటేనే నియోజకవర్గం, గ్రామాల్లో కానీ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ తనకంటూ ఓ ధైర్యం ఉందని చెప్పుకుంటాడు ఓ సామన్య కార్యకర్త. సుమారు 4 సంవత్సరాల కాలంలో వంశీచంద్‌రెడ్డి అలాంటి భరోసా కల్పించకపోవడంతో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ కార్యకర్తలు దిక్కుతోచని స్థితిలో మునిగిపోయారు. అదే తరుణంలో కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ పార్టీల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఆ పార్టీలకు చెందిన నాయకులు సిద్ధంగా ఉన్నారు. ఇదే అదునుగా చూసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముందస్తు ప్రణాళికతో పది నెలల ముందు ఐక్యత ఫౌండేషన్‌ను స్థాపించి సేవ మార్గాన్ని ఎంచుకొని నియోజకవర్గంలోని ప్రతి పల్లెలో తన పేరు వినిపించేలా సేవా కార్యక్రమాలను ముమ్మరంగా కొనసాగించారు. అంతర్గతంగా కాంగ్రెస్ పార్టీ వర్గీయులతో సత్సంబంధాలను కొనసాగించి పార్టీలో చేరడం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ వస్తుందా లేక సుంకిరెడ్డి సేవ కార్యక్రమాలు చేస్తేనే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాడా అన్న సందేహాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే సుంకిరెడ్డి ఏ పార్టీకి సంబంధం లేకుండా వ్యక్తిగత వ్యూహారచనతో చేసిన సేవలకు ప్రజలు తన పేరు వినగానే మా నాయకుడని చెప్పుకుంటున్నారు కానీ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న తర్వాత సుంకిరెడ్డితో సేవలందుకున్న ప్రజలంతా సుంకిరెడ్డి వైపే ఉంటారా లేక మిగతా పార్టీల వైపు చూస్తారా.? చేసిన సేవను మరిచిపోకుండా నియోజకవర్గ ప్రజలు సుంకిరెడ్డి వైపు ఉంటే కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ నిండినట్లవుతుంది. చల్లా వంశీచంద్‌రెడ్డి అధిపత్యం పూర్తిగా నిర్వీర్యమవుతుంది. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీతో నిత్యం సంబంధాలు కొనసాగిస్తూ దేశ రాజకీయాల్లో సైతం తన పాత్ర కొనసాగిస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డి తన స్వంత నియోజకవర్గంలో కార్యకర్తలకు దూరంగా ఉండి కల్వకుర్తిలో తన పట్టును కోల్పోయి కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చారని చెప్పుకోవచ్చు. ఇంట్లో గెలిచి రచ్చను గెలువాలనే సామెతను మరిచారేమో కానీ దేశ రాజకీయాల్లో ముందుకు సాగుతూ నియోజకవర్గంలో మాత్రం తన అనుచర వర్గం కూడా తనకు దూరమైన నియోజకవర్గంలో తన పార్టీ క్యాడరను నిలబెట్టుకోవాలని ఆలోచన చేయకుండానే నియోజకవర్గానికి, ప్రజలకు దూరంగా ఉండటంలో అంతార్యమేమిటో. చల్లా వంశీచంద్‌రెడ్డి అనునిత్యం సత్సంబంధాలు కొనసాగిస్తున్న రాహుల్‌గాంధీతో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట ముచ్చట కలిపి రాహుల్‌గాంధీ సమక్షంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇదంతా ఒక ఎత్తైతే ఇద్దరు నాయకులు కాంగ్రెస్ అధినేతతోనే సంబంధాలు కొనసాగించి కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలో బలోపేతం చేస్తారా లేక గత నాలుగు సంవత్సరాలుగా

పార్టీలో చేరిన అనంతరం భారీ కాన్వయితో కల్వకుర్తి నియోజకవర్గంలో సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ఫైల్

దేశ అగ్రనేత రాహుల్‌గాంధీతో చల్లా వంశీచంద్‌రెడ్డి ఫైల్

నియోజకవర్గానికి దూరంగా ఉన్న చల్లా వంశీచంద్‌రెడ్డి తన ఊనికిని మరింత కోల్పోయే విధంగా చేసి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అధిపత్యం కొనసాగిస్తారా అనే ప్రశ్నలు ప్రశ్నార్థకంగా మిగులుతున్నాయి. ఇద్దరు కలిసి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తే మరింత పార్టీ బలోపేతమవుతుంది కానీ ఒంటెద్దు పోకడతో సుంకిరెడ్డి తన అనుచర గణంతో కలిసి వ్యవహరిస్తే కల్వకుర్తి ప్రాంతంలో చల్లావంశీచంద్‌రెడ్డి కనుమరుగు కావడంతో పాటు కల్వకుర్తి నియోజకవర్గంలో మరోసారి కాంగ్రెస్ పార్టీ ఓటమి చవి చూడక తప్పదని పలువురు మేధావులు చర్చించుకుంటున్నారు. గత నెల 26న కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి 30వ తేదీన అంగ అర్భాటాలతో కల్వకుర్తి నియోజకవర్గంలో అడుగు పెట్టేందుకు ఎంతో ఖర్చు చేసి కల్వకుర్తి నియోజకవర్గం ముఖ ద్వారమైన కడ్తాల్ నుంచి భారీ కాన్వయితో వెల్దండకు చేరుకున్నారు. ఇదంతా కల్వకుర్తి నియోజకవర్గంలో పార్టీ పటిష్టం చేసేందుకు ప్రతినిత్యం కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నాయకులకు ఎలాంటి సమాచారమివ్వకుండా తన వ్యక్తిగత అనుచరగణంతో చేయడం వలన కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి చొరవతో కాంగ్రెస్ పార్టీ నుంచి షోకాజ్ నోటీసులు అందించారు.చల్లా వంశీచంద్‌రెడ్డితో సుంకిరెడ్డికి సఖ్యత కుదురుతుందో లేదో వేచి చూడాల్సిందే.

ఫౌండేషన్ సైనికుల పరిస్థితేమిటి.?

ఐక్యత ఫౌండేషన్‌ను ప్రారంభించి గ్రామాల్లో విస్తృతంగా సేవలను అందించేందుకు సుంకిరెడ్డి కొంత మందిని తన సైనికులుగా నియమించుకొని ప్రతి ఒక్కరికి నెల నెల జీత భత్యాలను అందిస్తూ గ్రామాల్లో ఉన్న పేద ప్రజలకు సేవలందించడంతో పాటు సుంకిరెడ్డి చేపడుతన్న సేవా కార్యక్రమాలను వివరించేందుకు నియమించిన సైనికుల పరిస్థితి నేడు అగమ్యగోచరంగా తయారైంది. సుంకిరెడ్డి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న రోజు నుంచి గతంలో తనకు పేరు ప్రతిష్టలు తీసుకొని రావడానికి ఎంతో కృషి చేసిన ఐక్యత ఫౌండేషన్ సేవలను విస్మరించడంతో వారి బ్రతుకులు రోడ్డున పడినట్లైంది. ఫౌండేషన్ ద్వారా సేవలను అందించి పేద ప్రజలను ఆదుకోవడం చేసిన కార్యక్రమాలు ఐక్యత ఫౌండేషన్ సైనికులను పట్టించుకోకపోవడంతో ఒక్కసారిగా సేవ కార్యక్రమాలు నిలిచిపోయి అభాగ్యులు సహాయం కోసం ఎదురు చూస్తున్నారు. పార్టీ తీర్థం పుచ్చుకోగానే సేవా కార్యక్రమాలు, సైనికులను విస్మరించారంటే రానున్న కాలంలో అధికారం దక్కిందంటే నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా మళ్లీ అమెరికాకు వెళ్లి తన వ్యాపారాలను కొనసాగిస్తే ఈ ప్రాంత ప్రజల పరిస్థితేమిటనే ఆలోచనలు మొదలాడుతున్నాయి.

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి : మంత్రి మల్లారెడ్డి

ఘట్‌కేసర్ రూరల్, జూలై 6, ప్రభాతవార్త:

గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మండలంలోని అవుశాపూర్, అంకుశాపూర్ గ్రామాల్లో మంత్రి గురువారం సుడిగాలి పర్యటన చేసి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. అవుశాపూర్‌లో దాదాపు పది లక్షల రూపాయలతో నిర్మించే భూగర్భ డ్రైనేజీ పనులకు మంత్రి కొబ్బరికాయ కొట్టి భూమిపూజ చేశారు. అనంతరం ఈద్గా ఆధునీకరణతో పాటు పలు దేవాలయాల్లో అదనపు వసతుల కల్పనకు భూమిపూజలు చేశారు. అనంతరం అంకుశాపూర్‌లో గ్రామ శివారులో దాదాపు పది లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డుకు కొబ్బరికాయ కొట్టి పూజలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బీఆర్ఎస్ హయంలోనే గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. గ్రామాల్లో పచ్చదనంతో పాటు పరిశుభ్రత వెల్లివిరుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ దయాకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఏనుగు కావేరి, కొమ్మిడి జలజ, గ్రామ ఉప సర్పంచులు ఏలుసాని అయిలయ్య యాదవ్, బాలమణి, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డి. బిక్షపతి గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమేశ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, బండారి శ్రీనివాస్ గౌడ్, డొంకెని శంకర్ గౌడ్, కె. సత్యనారాయణ రెడ్డి, చింతకింది వేణుగోపాల్, కె. వీరేశం, బడిగే శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రెడ్డి,చింతల గోపాల్ రెడ్డి, ఎ.బుచ్చిరెడ్డి బీజేపీ నాయకులు వై. మశ్చేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవుశాపూర్‌లో భూగర్భడ్రైనేజి నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి మల్లారెడ్డి.

అవుశాపూర్‌లో పేదలకు డబుల్‌బెడ్రూం ఇండ్లు కేటాయించాలని కోరుతూ మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న సర్పంచ్ వై. కావేరి.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని మంత్రికి వినతి

ఘట్‌కేసర్ రూరల్, జూలై 6, ప్రభాతవార్త:

గ్రామంలోని పేదవారందరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలని కోరుతూ అవుశాపూర్ గ్రామ సర్పంచ్ వై. కావేరి రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డికి వినతి పత్రం అందజేశారు. మంత్రి గురువారం అవుశాపూర్ గ్రామ పర్యటన సందర్భంగా మంత్రికి సర్పంచ్ డబుల్ బెడ్రూం ఇండ్ల గురించి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

ప్రమాదం కాదు..హత్యే..

-హత్య కేసు ఛేదించిన పోలీసులు
-విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్,జులై 06, ప్రభాతవార్త: వాహనంతో ఢీకొట్టి చంపితే..ప్రమాదంగా భావిస్తారని, రోడ్డు ప్రమాద చట్టాన్ని కొంతమంది నిందితులు చేత్తుల్లోకి తీసుకోవాలనుకున్నారు. వారి పన్నాగాన్ని పోలీసులు పసిగట్టి అసలు నిజం కక్కించారు. నిందితులను అదుపులోకి తీసుకుని పోలీసులు సరైన రీతిలో విచారించగా, ఉద్దేశ పూర్వకంగానే వాహనంతో ఢీకొట్టి హత్య చేశామని ఒప్పుకొన్నారు. ఈ సంఘటన మోమిన్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ నెల 2వ తేదీ జరిగిన విషయం పాఠకులకు విధితమే. ఈ విషయమై గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. మోమిన్‌పేట మండలం లచ్చనాయక్ తాండకు చెందిన మృతుడు విఠల్, అతని దగ్గరి సబంధీకులైన మోతిలాల్, పవన్ ల మధ్య గత కొంతకాలంగా భూ వివాదం ఉంది. లచ్చానాయక్ తండ గ్రామ పరిధిలో గల 75/13 సర్వే నెంబరులో గల 2.3 ఎకరాలు మోతిలాల్ కి రిజిస్ట్రేషన్ కావలసిన భూమిని మృతుడు విఠల్ కాని వ్యక్తుండా అడ్డుకున్నాడు. అక్రమంగా వేరే వాళ్ళ పేరుమీద రిజిస్ట్రేషన్ చేయించడంతో రూ.30 లక్షలు ఆర్థికంగా మోతిలాల్‌కి నష్టం జరిగింది. గ్రామంలో రాజకీయంగా సైతం మోతీలాల్‌ను ఒంటరి వాడిని చేసి ఎదగనీయకుండా విఠల్ అడ్డుపడుతున్నాడని విఠల్‌పై మోతీలాల్ కక్ష పెంచుకున్నాడు. దీంతో విఠల్‌ను ఎలాగైని చంపాలని మోతీలాల్ నిశ్చయించుకున్నాడు. మోతిలాల్ తమ్ముళ్లయిన పవన్, నరేందర్,బంధువైన రమేష్, పవన్ స్నేహితులైన రాజు, నరేష్‌లతో కలిసి కుట్రపన్నారు. ఏదైనా వాహనంతో ఢీకొట్టి చంపితే, అది యాక్సిడెంట్ కేసుగా పోలీసులు భావిస్తారని, తమ చేతులకు మట్టి అంటకుండా విఠల్‌ను హత్య చేయవచ్చని పన్నాగం పన్నారు. ఈ కుట్రలో భాగంగానే..రమేష్ వద్ద ఉన్న కర్ణాటక రిజిస్ట్రేషన్ ఉన్న ఒక తుఫాను వాహనం తీసుకొని, సంగారెడ్డి జిల్లా కంది గ్రామానికి చెందిన సల్మాన్ డ్రైవర్ ను రాజు సహాయంతో ఈ పథకాన్ని మొత్తం చెప్పి ఒప్పించారు. లక్ష రూపాయలకు అతనితో బేరం మాట్లాడుకుని ఈ నెల 1న వారి ప్లాన్‌లో భాగంగా సదాశివపేటలో మృతుడు విఠల్ పనిచేస్తున్న నర్సరీ వద్ద నుంచి విఠల్ యొక్క కదలికలను గమనిస్తూ తుఫాను వాహనంతో ఢీకొట్టే ప్రయత్నం చేసి విఫలమయ్యారు. మృతుడు విఠల్ హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాలు పోవని భావించి, ఆ రోజుకు వారి ప్రయత్నాన్ని విరమించుకొన్నారు. మరుసటి రోజైన 2వ తేదీన ఉదయం నుంచే సంగారెడ్డి చౌరస్తా నుంచి విఠల్ ను రక్కీ చేస్తూ ఏ విధంగానైనా తుఫాను వాహనంతో విఠల్ ని ఢీకొట్టి చంపాలని భావించారు. మృతుడు విఠల్, అతని భార్య ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్ ని మేకవ నంపల్లి దాటిన తర్వాత సీఎన్‌జీ గ్యాస్ గోడౌన్ సమీపంలోవేగంగా వెనుక నుంచి వచ్చి ఢీ కొట్టి విఠల్ ప్రయాణిస్తున్న మోటార్ సైకిల్‌ని సుమారు కిలోమీటర్ వరకు లాక్కెళ్ళారు. ఈ ప్రమాదంలో విఠల్ తీవ్ర గాయాలు కాగా, మృతుడు భార్య అనిత కు స్వల్ప గాయాలయ్యాయి. విఠల్‌ను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్య లో మృతిచెందాడు. నిందితుల వాహనాన్ని మోమిన్‌పేట్ పోలీసులు వెంబడించి స్వాధీనం చేసుకున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులను అదుపులోకి తీసుకుని వివచారించగా, కుట్రపూరితంగానే విఠల్ ను వాహనంతో ఢీకొట్టి హత్య చేసినట్లు నిందితులు ఒప్పుకోవడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా విఠల్ హత్యతో సంబంధం ఉన్న ఎనిమిది మంది నిందితులని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ తెలిపారు. కేసు ఛేధించిన ఎఎస్పీ సత్యనారాయణ, సీఐలు వెంకటేశం, టంగుటూరు శ్రీను, ఎస్ఐ లు సంతోష్, ఆనంద్, భరత్‌భూషణ్, విఠల్‌రెడ్డి లను ఎస్పీ అభినందించారు. అనంతరం వారికి రివార్డులు అందజేశారు.

విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి

టిఎస్ ఆర్‌టిసి సేవలను సద్వినియోగం చేసుకోవాలి : యాదయ్య



శేఖర్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న టిఎస్ఆర్‌టిసి కాలనీ బస్ ఆఫీసర్ మూలి యాదయ్య

యాచారం, జూలై 6 ప్రభాతవార్త

టిఎస్ఆర్‌టిసి కల్పిస్తున్న సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని టిఎస్ఆర్‌టిసి కాలనీ బస్ ఆఫ